# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
శనివారం
19.04.2025

సంపుటి : 15 సంచిక: 220
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## పంజాబ్‌దే మ్యాచ్.. స్వంత గడ్డపై ఆర్సీబీకి మరో ఓటమి

స్వంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మరో ఓటమి ఎదురైంది. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ఆర్సీబీపై పంజాబ్ కింగ్స్ సునాయాస విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో విజయం సాధించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. పంజాబ్ కింగ్స్ లెవెన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (PBKS vs RCB) జట్లు ఈ రోజు (ఏప్రిల్ 18) బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తలపడ్డాయి. ఈ విజయంతో పంజాబ్ పాయింట్ల పట్టికలో ఏకంగా రెండో స్థానానికి ఎగబాకింది. టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ పంజాబ్ బౌలర్లు అందరూ రాణించారు. పంజాబ్ బౌలర్ల ధాటికి ఆర్సీబీ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. టిమ్ డేవిడ్ (50 నాటౌట్), కెప్టెన్ రజత్ పటీదార్ (23) తప్ప మిగిలిన బ్యాటర్లు ఎవరూ పది పరుగులు కూడా చేయలేకపోయారు. దీంతో ఆర్సీబీ నిర్ణీత 14 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 95 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్‌ష్‌దీప్, ఛాహల్, బ్రార్, జాన్సన్‌కు రెండేసి వికెట్లు తీసుకున్నారు.

## ఎలాన్ మస్క్ తో మాట్లాడిన మోదీ

- వాషింగ్టన్ భేటీ అంశాలపై చర్చ
- 'ఎక్స్'లో పోస్ట్ చేసిన ప్రధాని



**చట్టం, ఢిల్లీ:** టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ విభాగ అధిపతి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'టెస్లా సీఈవో ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఈ ఏడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలనూ మేం ప్రస్తావించాం. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉంది' అని మోదీ రాసుకొచ్చారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ ఇంటర్నెట్ సంస్థలు భారత మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపుతున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధానితో మస్క్ భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ వంటి రంగాలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈ భేటీ జరిగిన కొన్ని రోజులకే.. భారత్‌లో టెస్లా నియామక ప్రక్రియ ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇక, షోరూం ఏర్పాటు కోసం స్థలం ఎంపికపైనా మస్క్ సంస్థ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు, మన దేశంలో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో, సునీల్ భారతీ మిట్టల్ కు చెందిన భారతీ ఎయిర్‌టెల్ ఒప్పందం చేసుకున్నాయి. అయితే, స్టార్‌లింక్‌కు భారత్ ఇంకా అనుమతులు మంజూరు చేయలేదు. ఈ క్రమంలోనే ఆ సంస్థ ప్రతినిధుల బృందంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల సమావేశమయ్యారు. స్టార్‌లింక్‌కు ప్రస్తుతమున్న భాగస్వామ్యాలు, భారత్‌లో భవిష్యత్ పెట్టుబడులు ప్రణాళికపై చర్చలు జరిపారు.

# 10 వేల కోట్లతో ఏఐ డేటా సెంటర్

- హైదరాబాద్ లో క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చిన ఎన్ టీటీ డేటా, నెయిసా కంపెనీలు
- టోక్యోలో సీఎం రేవంత్ సమక్షంలో ఎంవోయూ
- రుద్రారంలో రూ.562 కోట్లతో మరో కంపెనీ ఏర్పాటు చేయనున్న తోషిబా
- జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడులను సాధించిన రేవంత్ సర్కారు
- ఇండియా– జపాన్ భాగస్వామ్య రోడ్ లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- పలు దిగ్గజ కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర బృందం సమావేశం
- ఈవీ, టెక్స్ టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ లో పెట్టుబడులు పెట్టాలని కోరిన సీఎం రేవంత్
- అభివృద్ధిలో టోక్యో నుంచి ఎంతో నేర్చుకున్నానని కామెంట్స్



**చట్టం, హైదరాబాద్:** జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టుబడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుంది' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**తెలంగాణలో ఇన్వెస్ట్ చేయండి: సీఎం రేవంత్**

జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టోక్యోలో నిర్వహించిన ఇండియా- జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర బృందం సమావేశమైంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన ప్రచార వీడియోలను రేవంత్ బృందం ప్రదర్శించింది. హైదరాబాద్ అభివృద్ధికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నానని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు. భారత్, జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్ నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

## ఉస్మానియా డాక్టర్లను అభినందించిన సీఎం

'నేను రానుబిడ్డో సర్కారు దవాఖానకు'.. అన్న నానుడిని ఉస్మానియా ఆస్పత్రి డాక్టర్లు తిరగరాశారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్లు తలచుకుంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరని రుజువు చేశారన్నారు. ఇటీవల షిర్డీకి వెళ్తున్న క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురైన ఏపీకి చెందిన 22 ఏళ్ల యువకుడిని చేర్చుకునేందుకు ప్రైవేట్ హాస్పిటల్ సిబ్బంది నిరాకరించడంతో అతడి కుటుంబ సభ్యులు ఉస్మానియాకు తరలించారు. అక్కడ డాక్టర్లు యువకుడిని అడ్మిట్ చేసుకుని సర్జరీ నిర్వహించారు. ప్రస్తుతం ఆ యువకుడు కోలుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిన ఉస్మానియా డాక్టర్లు రంగా అజ్మీరా, విక్రమ్ బృందం ఆదర్శంగా నిలిచారని అభినందించారు.

## కంచ గచ్చిబౌలి ఇష్యూలో అక్రమాలపై విచారణ జరిపించాలి

- ఇప్పటికే ఆధారాలతో సహా దర్యాప్తు సంస్థలకు తెలిపాం
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదని మీరు నిరూపించుకోవాలి
- పర్యావరణంపై మీ చిత్తశుద్ధిని చూపించాలి
- ప్రధాని మోదీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి



**చట్టం, హైదరాబాద్:** ప్రధాని నరేంద్రమోదీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధానిగా పర్యావరణంపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయమిదన్నారు. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' ద్వారా ప్రధానిని ఆయన కోరారు. 'కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాలి. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. దీనిపై ప్రధాని వ్యాఖ్యలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10వేల కోట్ల ఆర్థిక మోసం. దీనిపై ఇప్పటికే దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా తెలిపాం. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ నిర్ధరించింది. స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి' అని కేటీఆర్ కోరారు.

## చాహల్.. నీకు నేను పెద్ద ఫ్యాన్

- పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా కామెంట్స్
- స్టార్ స్పిన్నర్ తో స్పెషల్ చిట్ చాట్



**చట్టం, స్పోర్ట్స్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో 4 రోజుల కిందట జరిగిన మ్యాచ్ లో అద్భుతమైన ఆటతీరుతో కోల్‌కతా నైట్‌రైడర్స్ ను కట్టడి చేసిన పంజాబ్ సూపర్ కింగ్స్ గ్రాండ్ విక్టరీ సాధించింది. యుజ్వేంద్ర చాహల్ 4/28 దెబ్బకు 112 పరుగుల టార్గెట్ ను ఛేదించలేక కోల్‌కతా 95 పరుగులకే కుప్పకూలింది. అయితే, చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరుతో మ్యాచ్ జరిగే ముందు చాహల్ తో పంజాబ్ ఓనర్ ప్రీతి జింటా స్పెషల్ చిట్‌చాట్ చేసింది. ఈ చిట్ టాను పంజాబ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. తక్కువ టార్గెట్ ఉన్న సమయంలో బౌలింగ్‌కు వచ్చినప్పుడు ఏమనుకున్నావ్? అని ప్రీతి జింటా చాహల్ ను అడిగింది. 'ప్రత్యర్థి ఎదుట మనం తక్కువ లక్ష్యం ఉంచాం. ప్రత్యర్థి బ్యాటర్లను చూస్తే దాన్ని కాపాడుకోవడం తేలికగా అనిపించలేదు. పవర్ ప్లే చాలా కీలకమని భావించా. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో మాట్లాడినప్పుడూ ఇదే అనుకున్నాం. జట్టుగా మేం పోరాడాం. నేను వికెట్ తీసిన తర్వాత విజయం సాధించేందుకు అవకాశం ఉందని భావించా. కెప్టెన్ శ్రేయస్ ఇచ్చిన స్వేచ్ఛతో ప్రత్యర్థిని కట్టడి చేయగలిగా. స్లిప్‌లో ఫీల్డర్ అవసరమా? అని శ్రేయస్ అడిగాడు. అవును, నాకు కావాలని చెప్పా. ఫీల్డర్ దగ్గరగా ఉంటే బ్యాటర్ ఒత్తిడికి గురవుతాడు. రస్సెల్ క్రీజ్‌లో ఉంటే.. మా నుంచి మ్యాచ్ లాగేసుకుంటాడని తెలుసు. అతడికి ఎక్కువగా స్ట్రైకింగ్ రాకుండా చేయగలిగాం. దీంతో టార్గెట్‌ను కాపాడుకునేందుకు చివరి వరకూ ప్రయత్నించి విజయవంతమయ్యాం. బ్యాటర్లు విఫలమైనప్పుడు బౌలర్లు ముందుకొచ్చి డిఫెండ్ చేయగలిగితే నాతోపాటు ఫ్యాన్స్ చాలా సంతోషపడతారు. మేం లక్ష్యాన్ని కాపాడుకోవడానికి ఎప్పుడూ పోరాడతాం. ఆ విషయంలో ఎలాంటి లోటు ఉండదని బలంగా చెప్పగలను' చాహల్ ఈ చిట్ చాట్ లో తెలిపాడు. అయితే, చివరలో ప్రీతిజింటా మాట్లాడుతూ.. 'చాహల్ నీకు నేను పెద్ద ఫ్యాన్ ను.. ఈ విషయం మరోసారి చెబుతున్నా' అని పేర్కొంది.

# పార్టీ లైన్ దాటితే సీరియస్ యాక్షన్

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను జనాల్లోకి తీసుకెళ్లాలి
- నాయకులు, కార్యకర్తలు కో ఆర్డినేషన్ తో పనిచేయాలి
- బీజేపీ నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడుతారు
- ఆ పార్టీకి ఇలాంటివి తప్ప అభివృద్ధిపై ఆలోచన లేదు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం

**చట్టం, హైదరాబాద్:** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ నేతలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని.. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శుక్రవారం గాంధీ భవన్ లో జహీరాబాద్, చేవెళ్ల ఎంపీ సెగ్మెంట్ల సమీక్షా సమావేశం జరిగింది. ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథన్, మంత్రులు దామోదర రాజనర్సింహా, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ మంత్రి గీతా రెడ్డి, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంపై వెనకబడిపోతున్నామన్నారు. ఏడాదిన్నర పాలనలో దేశ చరిత్రలో నిలిచిపోయే కుల గణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సన్న బియ్యం పంపిణీని మన ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వ పథకాలను జనాల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలన్నారు.

**ఆ రాష్ట్రాల్లో సన్న బియ్యం ఇస్తున్నారా?**

బీజేపీ నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు. వాళ్లు మతం గురించి తప్ప.. అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. 'బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇస్తున్నారా? కులం, మతం పేరుతో రాజకీయాలు తప్ప.. బీజేపీకి అభివృద్ధి పట్టదు. మతం పేరుతో చేసే రాజకీయాలకు కాలం చెల్లింది. మూసీ పునరుజ్జీవం విషయంలో బీజేపీకి స్పష్టత లేదు. బీజేపీ నేతలకు రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలనే సోయి లేదు. మెట్రో విస్తీర్ణంలో హైదరాబాద్ రెండో స్థానం నుంచి తొమ్మిదో స్థానానికి పడిపోయింది.



మెట్రో రెండో దశకు కేంద్రం అనుమతి, నిధులు తీసుకురావాలనే ఆలోచన లేదు' అని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.

## ఎంఎంటీఎస్ లో అత్యాచారయత్నం.. అంతా తూచ్..

- పోలీసులను తప్పుదోవ పట్టించిన యువతి
- ఇన్ స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ప్రమాదవశాత్తు రైలులో జారిపడి గాయాలు
- రేప్ అటెంప్ట్ జరిగినట్లు పోలీసులను నమ్మించిన యువతి
- కేసు వివరాలను వెల్లడించిన రైల్వే ఎస్పీ చందనా దీప్తి



**చట్టం, హైదరాబాద్:** సికింద్రాబాద్ ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం కేసు కీలక మలుపు తిరిగింది. విచారణలో పోలీసులను యువతి తప్పుదోవ పట్టించిందని రైల్వే ఎస్పీ చందనా దీప్తి వెల్లడించారు. సెల్‌ఫోన్‌తో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడినట్లు ఆమె తెలిపారు. పోలీసులకు కట్టుకథ చెప్పి తనపై అత్యాచారం జరిగినట్లు ఆ యువతి పోలీసులను నమ్మించినట్లు నిర్ధారించారు. కేసు వివరాలను శుక్రవారం ఎస్పీ మీడియాకు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా సుమారు 300కుపైగా సీసీ కెమెరాలను రైల్వే పోలీసులు పరిశీలించారు. దాదాపు 120 మంది అనుమానితులను ప్రశ్నించారు. ఆ తర్వాత యువతిపై అత్యాచారం జరగలేదని రైల్వే పోలీసులు తేల్చారు. న్యాయసంబంధమైన అంశాలను పరిశీలించి కేసును మూసివేసే యోచనలో రైల్వే పోలీసులు ఉన్నారు. మేడ్చల్ జిల్లాలోని ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్న అనంతపురం జిల్లాకు చెందిన యువతిపై ఓ యువకుడు ఎంఎంటీఎస్ రైలు బోగీలో అత్యాచారానికి పాల్పడినట్లు వచ్చిన వార్తలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. కొంపల్లి సమీప ప్రాంతంలోని రైలు బ్రిడ్జి వద్ద కిందపడి గాయపడిన ఆమెను తొలుత గాంధీ ఆసుపత్రికి, ఆ తర్వాత ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకున్నట్లు సమాచారం.

## ఆ టైమ్ లో బాగా కోపం వచ్చింది

- అందుకే అలా అరవాల్సి వచ్చింది
- గతేడాది ఇంగ్లండ్ తో జరిగిన
- టెస్ట్ మ్యాచ్ లో స్టంప్ మైక్ రికార్డ్ పై రోహిత్ శర్మ క్లారిటీ



**చట్టం, స్పోర్ట్స్:** గతేడాది ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ అన్న మాటలు స్టంప్ మైకులో రికార్డ్ అయిన సంగతి తెలిసిందే. ఆ టైమ్ లో సహచర ఆటగాళ్లను రోహిత్ శర్మ మందలించాడు. అప్పటి సంగతిని తాజాగా గుర్తుచేసుకున్న ఈ స్టార్ క్రికెటర్ దానికి వివరణ ఇచ్చాడు. 'ఇక్కడ ఎవరూ ఖాళీగా.. పనీపాటా లేకుండా గార్డెన్‌లో తిరిగేందుకు రాలేదు'' అంటూ సహచర ఆటగాళ్లను ఒకింత తీవ్ర స్వరంతోనే మందలించాడు. అప్పట్లో వైరల్ అయిన ఈ వ్యాఖ్యలపై రోహిత్ శర్మ తాజాగా స్పందించాడు. 'ఆరోజు వైజాగ్‌లో మ్యాచ్. ఓవర్ పూర్తయ్యే సమయంలో మా వాళ్లు ఏదో వాకింగ్‌కు వచ్చినట్లు గార్డెన్‌లో నడిచినట్లుగా అటూ ఇటూ తిరుగుతున్నారు. ఒక్కరూ పరిగెత్తడం లేదు. మైదానంలో చురుగ్గా లేనేలేరు. మ్యాచ్ చేజారిపోతుందేమోననిపించింది. అది మాకు అతి ముఖ్యమైన, తప్పక గెలవాల్సిన మ్యాచ్. అందుకే ఈరోజు మనమంతా ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి అని మా వాళ్లకు ఆరోజు పొద్దునే గట్టిగా చెప్పాను. కానీ వాళ్లేమో గ్రౌండ్‌లో సరదాగా చక్కర్లు కొడుతున్నారు. అప్పుడు మేము ఒక్క వికెట్ అయినా తీయాలని పరితపించిపోతున్నాం. కానీ ఎవరూ అందుకు తగ్గ ప్రయత్నం చేసినట్లు అనిపించలేదు. అందుకే నాకు కోపం వచ్చింది. మా వాళ్లకు గట్టిగానే క్లాస్ తీసుకున్నా. ప్రత్యర్థి జట్టు భాగస్వామ్యాలను కూల్చాలని చెప్పా. అలాంటి సమయంలో సమిష్టిగా పనిచేస్తేనే ఫలితం వస్తుంది. అయితే, మా వాళ్లు ఎవరి పనిలో వాళ్లు బిజీగా ఉన్నట్లు కనిపించింది. అందుకే అలా అన్నాను'' అని రోహిత్ శర్మ గుర్తు చేసుకున్నాడు.

## ఈదురుగాలులు.. వడగళ్లు

- గ్రేటర్ సిటీలో వాన బీభత్సం
- గాలిదుమారానికి విరిగిపడ్డ చెట్లు
- పలుచోట్ల పడిపోయిన కరెంట్ స్తంభాలు
- పలు ప్రాంతాల్లో దంచికొట్టిన వర్షం
- జలమయమైన రోడ్లు.. ట్రాఫిక్ జామ్

**చట్టం, హైదరాబాద్:** గ్రేటర్ సిటీలో మరోసారి వర్షం దంచికొట్టింది. శుక్రవారం పొద్దంతా ఎండ కొట్టగా.. సాయంత్రం నుంచి వర్షం మొదలైంది. పలు చోట్ల ఈదురుగాలులు, వడగండ్ల వాన బీభత్సం చేసింది. గాలి దుమారానికి చెట్లు విరిగి పడ్డాయి. పలు చోట్ల కరెంటు స్తంభాలు పడిపోయాయి. రోడ్లపై చెత్తాచెదారం నిండిపోయింది. ఎస్ఆర్ నగర్, బోరబండ, జూబ్లీహిల్స్, కోఠి, నాంపల్లి, హిమాయత్‌నగర్, కార్వాన్, కుత్బుల్లాపూర్, వనస్థలిపురం, బంజారాహిల్స్, అమీర్ పేట, ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్, కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ ఏరియాల్లో గాలి దుమారం, వడగండ్ల వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, నార్సింగి మున్సిపాలిటీ పరిధి కోకాపేట్ వద్ద ఈదురుగాలితో కూడిన వర్షం పడింది. భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఆఫీసుల నుంచి ఇండ్లకు వెళ్లే టైం కావడంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు.

**శంషాబాద్ లో కరెంట్ కు అంతరాయం..**

శంషాబాద్ లో ఈదురు గాలులతో కూడిన వర్షం మండలంలో పలు ప్రాంతాల్లో కరెంట్ సప్లయ్ కు ఇబ్బంది ఏర్పడింది. విద్యుత్ సరాఫరా నిలిచిపోవడంతో జనం ఇబ్బంది పడ్డారు. ఓల్డ్ సిటీలోని పలు ప్రాంతాల్లోనూ గాలి దుమారంతో వర్షం పడుతోంది. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.



CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## నేషనల్ గ్లోబల్ అవార్డ్ 2025 కు ఎంపికైన బోధన్ వాసి..



**చట్టం, బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన చింతాకుల లోకేష్ గౌడ్ మార్కెటింగ్ & సోషల్ సర్వీస్ విభాగంలో సేవలకు గాను నేషనల్ గ్లోబల్ అవార్డ్ 2025 కు ఎంపికయ్యాడు..

## ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ ను ప్రారంభించిన చైర్మన్...



**చట్టం బీర్కూర్:** బాన్సువాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ లో మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజ మ్మగణేష్ సుమారు 2 లక్షల విలువ చేసే ఆటోమే టిక్ ప్యాడి క్లీనర్ ను ప్రారంభించారు, ఈ సంద ర్భంగా అయన మాటాడుతూ మిషన్ గంటకు మూడు ఎకరాల వడ్లను క్లిన్ చేస్తుందని జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద బాన్సువాడ బీర్కూర్ ఎల్లారె డ్డి బిక్కనూర్ 4 మార్కెట్ కమిటీ లకు ఒక్కకోటి చొప్పున ఇవ్వడం జరిగిందని తెలిపారు,గతంలో 6 గురు కలిసి చేసే పనిని ఇప్పుడు ఓకే రైతు ఉంటే సరిపోతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఏంఒ రమ్య నాయకులు మంత్రి గణేష్ మార్కెట్ సెక్రటరీ నరేందర్ డైరక్టర్ నందు రైతులు రఫీక్,భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి 15000 ఆర్థిక సహాయం అందజేత..



**చట్టం బీర్కూర్:** బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామంలో తోటి 20002001 10th బ్యాచ్ లో చదువుకున్న మిత్రుడు గాజుల సాయిలు గత కొన్నిరోజులుగా ఆరోగ్యం క్షిణించడంతో ఇటీవల సోమవారం మరణించడంతో తోటి మిత్రులు వా రికుటుంబ సభ్యులకు 15000 రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న వారు నాగరాజు, రాజేందర్, రమేష్, నగేష్, రవీందర్, పీరిగొండ, శంకర్ మి త్రబృందం ఉన్నారు

## పశువుల సంరక్షణకే వ్యాధి నివారణ టీకాలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం తాడ్ బిలోలి గ్రామంలో శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. రెంజల్ మండలం పశు వైద్యశాల డాక్టర్ విఠల్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ఒక పశువుకు సంభవిస్తే ఇతర పశువులకు సంభవించే ఆస్కారం ఉంటుందని సూచించారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఈనెల 15 తేదీ నుండి నిరంతరము మే నెల 15 తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. తాడ్ బిలోలి గ్రామంలో ఎద్దులు, ఆవులకు 98, గేదెలకు 125 గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో అనిమల్ అబ్జర్వేషన్ సబర్ నెట్ గంగరాజు, నాగరత్నం , గోపాలమిత్ర భాస్కర్ గౌడ్, యశ్వంత్, కార్యాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కక్ష పూరితంగానే ఈడీ నోటీసులు



**చట్టం ఎల్లారెడ్డి:** నేషనల్ హేమరల్డ్ ఈడి కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీపై ఏ1, రాహుల్ గాంధీపై ఏ2 గా కేంద్ర ప్రభుత్వం అక్ర మంగా కేసులు నమోదు చేయించారని, ఈడి చార్జి షిట్ దాఖలు చేయడం కక్ష పూరితమేనని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించా రు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో పట్టణ కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తమ పార్టీ అగ్రనేతలపై కక్ష పూరితంగానే ఈడీ నోటీసులు, కేసులు బనాయిస్తున్నట్టు ఆరోపించారు. బీజేపీ వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పోరాడుతుంటే తమ పార్టీ అగ్రనేతలను ఈడీ కేసులు, చార్జిషీట్లతో ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ కేసు ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అరుణ, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉష గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజార్ ఖాద్రి, ఎల్లారెడ్డి మండలం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, మాజీ ఎంపీటీసీ శకవత్ అలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న లక్ష్మణ్, వెల్లుట్ల సంతోష్ కుమార్, సబ్బల్పూర్ సాయిబాబా, వివిధ గ్రామాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ వార్డుల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## షాబ్దిపూర్ కొనుగులు కేంద్రం వద్ద నిరసన...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** తూకాల్లో అదనంగా ధాన్యం కాంటా చేస్తున్నారని రైతులు ఆందోళన చేపట్టారు. ఈ ఘటన కామారెడ్డి మండలం శాబ్దిపూర్ కొనుగోలు కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది.రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో గురువారం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. సిబ్బంది వేస్తున్న కాంటాలో అదనంగా 2 కిలోలు ధాన్యం తీసుకుంటున్నారని రైతులు ఆరోపించారు. సొసైటీ ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో పీఏసీఎస్ కార్యదర్శి కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి కాంటాలో బరువులు సరి చేస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు

## అక్బర్ భాగ్ లో భారీ చోరీ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మిస్బావుల్ రెహ్మాన్ అనే వ్యక్తి కుటుంబ సమేతంగా హైదరాబాద్ వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. పడక గదిలో ఉన్న బీరువాను ధ్వంసం చేసి అందులోని 13 తులాల బంగారం, 40 తులాల వెండితోపాటు నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరీ గురువారం రాత్రి జరిగి ఉంటుందని అనుమానా లు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం ఉదయం మిస్బాహుల్ రెహమాన్ కొడుకు ఇంటికి వచ్చేసరికి గేట్ తాళం వేసింది వేసినట్టు ఉండగా ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడినట్టు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆనవాళ్ళు, వేలిముద్రలు సేకరించారు. నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీల ఘటనలు విపరీతంగా పెరిగాయి.

# ఇంటిగడప లోపల కులంమతం...గడప దాటితే మనమందరం భారతీయులం...




- **తడ్కల్ లో పూజ్య శ్రీ డా"బసవలింగ అవధూత**

**చట్టం నారాయణఖేడ్ ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో 4 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రవచన కార్యక్రమంలో భాగంగా పూజ్య శ్రీ డాక్టర్ బస వలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి & దేగల్ మడి ఆశ్రమ పిఠాధిపతి) గ్రామం చిల్లపల్లి, కుప్పనగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి ప్రవచన కార్య క్రమంలో మాట్లాడుతూ... దిన నిత్యం భగవత్ ధ్యానం మనవరాదు గురు ఉపదేశం తీసుకోవాలి గురు మంచోడై ఉండాలి శిష్యుల కూడా మంచోడై ఉండాలి ఆ ఇద్దరి మధ్య కనెక్షన్ ఏ కలెక్షన్ ఆత్మ సంబంధం, ఈ శరీరంలో కేని గాలి అనేది వెళ్లిపోతే ఏమి ఉండదు అప్పుడు మనం సాధించేది ఏం ఉండదు చిన్న చిన్న గొడవలకు ప్రాణాల తో చెలగాటం ఆడుకోకండి మీ అన్న కన్నా మీ తమ్ముని కన్నా ఎంతోకొంత భూమి ఎక్కువన్న అయితది లేదా తక్కువన్నా అయితది మా అన్న నే కదా మా తమ్ముడే కదా అని వదిలేయండి పంచాయతీలు పెట్టుకోకండి. అందరు సమానంగా ఉండండి. సావ్కారి కాలం చేస్తే గరిబోడు మట్టికి పోండి, గరిబోడు కాలం చేస్తే సావ్కారి మట్టికి పోండి మంచి చెప్పే కాలం లేదు.

**ఉన్న భూములు అమ్మకోకండి భూమిపై యూరియ ఎక్కువ వాడకండి**

భూమి బండాలెక్క అయితుంది యూరియ ఎక్కువ వాడకండి భూమి సారవంతం తగ్గిపోయింది గడ్డి మందు కొట్టడం వాళ్ళ కూడా క్యాన్సర్ వస్తుంది. ఇప్పటికే ముందు ముందు చాలా కష్టం ఎదురుకోవలసిన వస్తుంది మంచి చెప్పే కాలం లేదు పడి పంటలు మంచిగా పండిచూకోండి. మీ ఇంట్ల క్యాన్సర్ రోగం రావద్దు అంటే ఎర్ర గోధుమలు సాయి జొన్నలు తినండి.జీవితం ఉన్నంత వరకు మహా త్ముల సాంగత్యం చేసుకోండి.

**యువత ఆన్లైన్ గేమ్స్ కి అలవాటు పడకండి**

షేర్ మార్కెట్ అడి డబ్బులు వృధా చేసుకోకండి. సారా తాగి తల్లితండ్రులకు తిట్టకండి.మీ సంసారాలు ఖరాబ్ చేసుకోకండి. జీవితంలో ఎన్ని సంపాదించిన మనతో పాటు ఏవి రావు పేరు ఒక్కటే వస్తుంది మంచి పేరు నలుగురికి దానం చేసే గుణం కలిగి ఉండాలి. గురువుకు గౌరవం ఇవ్వాలి తల్లితండ్రులు తరువాత మనకు మొదట గురువే ప్రతేక్ష్య దైవ స్వరూపం. తల్లిదండ్రులకు అన్నం పెట్టాలి. భక్తులందరికి అన్నప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రవచన కార్యక్రమం లో తడ్కల్ గ్రామ భక్తులు ప్రక్కన ఉన్న గ్రామాల భక్తులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం




**(చట్ట కామారెడ్డి ప్రతినిధి):** కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ల సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి లో రక్త దాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదా తల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు తెలియజే శారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ కామారెడ్డి, నిజామా బాద్ జిల్లాలలో 400 మందికి పైగా చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని వేసవికాలం కావడంతో రక్త నిల్వలు తగ్గిపోవడం వలన 15 రోజులకు కావలసిన ఒక యూనిట్ రక్తం 30 రోజులు గడిచిన దొరకడం లేదని వీరిలో చాలామంది హైదరాబాద్, నిజామాబా ద్ కి రక్త మార్పిడికి వెళ్లడం జరుగుతుందని వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం రక్తదాన శిబి రాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చే స్తున్న రక్తదాతలకు పదివేల రూపాయల విలువైన జ్యూస్ బాటిల్లను అందజేస్తున్న ముస్త్యాల రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్మన్ గా కాపర్తి నాగరాజు,ముఖ్య అతిథులుగా శేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,ఆర్యవైశ్య కార్పొరేష న్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా,కార్పొరేటర్ మాధవరం రోజా దేవి,యూత్ అధ్యక్షులు కట్ట రవి కుమార్ లు రావడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గంప ప్రసా ద్,ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## సమాజాన్ని తప్పుదోవ పట్టించిన హెడ్మాస్టర్ పై చర్యలు తీసుకోవాలి

- **ప్రమోషన్ కోసం డేట్ అఫ్ బర్త్ ను మార్చడం సిగ్గుచేటు**
- **ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్**




**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:** విద్యాబుద్ధులు చెప్పి సమా జానికి ఆదర్శంగా నిలవాల్సిన ఓ ప్రధానోపాధ్యాయుడు తన ప్రమోషన్ కోసం ఏకంగా తన సర్వీస్ బుక్ లో తన పుట్టినరోజును మార్చి ఉపాధ్యాయ సమాజమే తల దించుకునే విషయం చేశారని, అతడుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు వారు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంటూ... రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచేర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత స్థాయి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎం. వెంకట్ రెడ్డి గణిత శాస్త్ర ప్రధానోపాధ్యాయుడిగా కొనసా గుతున్నారని పేర్కొన్నారు. అయితే తన ఉద్యోగ సర్వీస్ లో భాగంగా ప్రమోషన్ కోసం కక్కుర్తి పడి పుట్టిన తేదీ ప్రకారం ఆయన రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్ ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం 2024 ఏప్రిల్ మాసంలో ఉద్యోగ విరమణ పొందాల్సి ఉండే అని గుర్తు చేశారు. ఒరిజినల్ డేటాఫ్ బర్త్ 05/04/1963 పదవ తరగతి స్కూల్ బోనోఫైడ్ ఉండగా ప్రమోషన్ కోసం 05/04/1965గా ఉద్యోగ సర్వీస్ పుస్తకంలో, ఆన్ లైన్ లో మార్చుకొని గత 12 నెలలుగా ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ పెద్దఎ ల్కిచేర్ల ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ 15 లక్షల రూపాయల వరకు డ్రా చేశారని మండిపడ్డారు. అంతేకాకుండా 2013 వ సంవత్సరంలో ఆయన ప్ర మోషన్ కోసం హైదరాబాదులోని కోటి ఆసుపత్రిలో ఫేక్ వికలాంగుడి సర్టిఫికెట్ తీసుకొని వికలాంగుల కోట కిందనే ప్రమోషన్ తీసుకున్నారని రీజినల్ జాయింట్ డై రెక్టర్ విచారణ జరిపి గతంలోనే మహబూబ్ నగర్ జిల్లా డీఈఓకి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుందని వారు వివరించారు. సమాజంలో గౌరవప్ర దమైన ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తెచ్చే విధంగా వ్యవ హరించిన సదరు ప్రధానోపాధ్యాయుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అనుమానాస్పద స్థితిలో కానిస్టేబుల్ మృతి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి జిల్లాలో అను మానాస్పద స్థితిలో ఓ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం కామారెడ్డి జిల్లా పిట్లం మండలం సిద్ధాపూర్ చెరువు వద్ద వెలుగు చూసింది. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామా నికి చెందిన బుచ్చయ్య (35) సిద్ధాపూర్ చెరువు కట్ట వద్ద పడి ఉండగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బుచ్చయ్య రాత్రివేళ బైక్ పై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యాడా లేక మరేదైనా జరిగి ఉంటుందా అనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. బైక్ చెట్టును ఢీకొట్టడం వల్ల ప్రమాదం 200 ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు పిట్లం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఎస్సై రాజు తెలిపారు. రెండు సంవత్సరాలుగా బుచ్చ య్య పిట్లం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు ని ర్వహిస్తున్నాడు. బుచ్చయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి....



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజ కవర్గం మద్నూర్ మండలం పెద్ద తాడ్గుర్ గ్రామ అధ్యక్షులు కొండవర్ రాజు పిల్లల నూతన వస్త్ర ధారణ కార్యక్రమంలో జుక్కల్ మండల మాజీ జడ్పీటీసీ దాదా రావు పటేల్, అంతాపూర్ శంకర్ పటేల్ బాబు పటేల్ , జుక్కల్ నియోజకవర్గ ఎస్సి సెల్ ఛైర్మన్ సౌదాగర్ అరవింద్ , బందు పటేల్ , బాలాజీ పటేల్, యువ నాయకులు శుభాష్,పాల్గొ నడం జరిగింది వారితో పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కృపా నిరీక్షణ మినిస్ట్రీస్ లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్ :** పెద్ద అంబర్పేట్ 4వ వార్డు పరిధి శాంతినగర్ కాలనీలోని కృపా నిరీ క్షణ మినిస్ట్రీస్ లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన నిర్వ హించారు. క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలతో గంటలు మోగించారు. సంఘ సభ్యులు ఏసుక్రీస్తు కల్వరి సిలువలో పలికిన ఏడు మాటలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పాస్టర్ సిల్వధర్ గుడ్ ఫ్రైడే విశి ష్టతను వివరించారు. పాస్టర్ సిల్వధర్ మాట్లాడుతూ.. మానవుల పాప విముక్తి కోసం ఏసుక్రీస్తు కల్వరి సిలువలో రక్తం కార్చి మృతి చెందారన్నారు. లోకంలో ఎవరూ చేయని త్యాగాన్ని ఆయన చేశారన్నారు. ఆయన త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యా లను నేర్పిస్తాయని పాస్టర్ సిల్వధర్ అన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంత వరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో పాస్టర్ సిల్వధర్ తెలియజేశారు. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, కరుణ, సాదరభావం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన అన్నారు. ప్రార్థనల అనంతరం క్రైస్తవ సోదర, సోదరీమణులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సభ్యులు, యూత్ సభ్యులు, మహిళలు, పిల్లలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బేతేలు ప్రార్థన మందిరంలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రై డే



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** గుడ్ ఫ్రైడే ను పు రస్కరించుకొని శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా మున్సిపల్ కేంద్రంలోని బెతెల్ నగర్ బెతెల్ ప్రార్థన మందిరంలో భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు ప్ర త్యేక ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను పాస్టర్ తో పాటు బేతేలు మందిరంలో ఉన్న ప్రతి ఒక్కరు ధ్యానించారు. బేతేలు మందిర పాస్టర్ ధీరజ్ డేనియల్ మాట్లాడుతూ కల్వరి సిలువలో ఏసుక్రీస్తు చూపిన త్యాగం, ప్రేమ, దయగుణం కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రైస్తవ సోదరులు క్రైస్తవ సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా వికారాబాద్ లోని క్రీస్తు ప్రార్థన మందిరాలలో క్రైస్తవులు శుక్రవారం ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఉపవాస ప్రార్థనలతో పట్టణంలోని అన్ని చర్చిలలో క్రైస్తవులు ఆరాధన కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు. ఏసుక్రీస్తు సిలువలో చెప్పిన మాటలను పాస్టర్లు వివరించారు.

## టయోటా కార్స్ గ్రామీణ మహోత్సవం



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** టయోటా బ్రాండ్ కు చెందిన కార్లను గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు కూడా అందుబాటులోకి తేవాలనే ఆలోచన చేయడం అభినందనీయమని వికారా బాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు వికారాబా ద్ పట్టణంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ ల్లో ఏర్పాటు చేసిన టయోటా కార్స్ గ్రామీణ మహోత్సవం కార్యక్రమాన్ని మంజుల రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టయోటా సంస్థ నిర్వాహకులకు అభినందన తెలిపారు. ఈ సందర్భంగా జిఎం చిట్టిబాబు గారు మాట్లాడుతూ సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉన్నవారు ఒక్క రూపాయి డౌన్ పేమెంట్ చెల్లించి టయోటా వాహనాన్ని సొంతం చేసుకోవచ్చని అన్నారు 18, 19 తేదీలు రెండు రోజులు అందుబాటు ఉండే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, వికారాబాద్ పట్టణ ప్రముఖులు బస్వరాజ్, గోవర్ధన్ రెడ్డి, లవ కుమార్, తస్వర్ అలీ, హాఫీజ్, జనార్దన్ రెడ్డి, జబ్బర్, బషీర్, టయోటా జీఎమ్ చిట్టిబాబు, మార్కెటింగ్ మేనేజర్ శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్క అందజేత..



**చట్టం బీర్కూర్ :** బీర్కూరు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుని మండల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుడు గొండ్ల సౌభాగ్య రేఖా భర్త కిషోర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగి ఉంటే ముఖ్యమంత్రి సహాయనిది ప్రజలంద రికీ తప్పకుండా వర్తిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు శశికాంత్,సందీప్, ఏఎంసీ వైస్ చైర్మన్ యమరాములు, మన్నన్ లాయక్ కోరిమె రఘు తదితరులు ఉన్నారు.

## పోచారం పై చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం..



**చట్టం బీర్కూర్:** బీర్కూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు శుక్రవా రం పాత్రికేయ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచారం శ్రీని వాస్ రెడ్డి మరియు వారి కుటుంబం పైన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హత్య రాజ కీయాలాగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీని వాస్రెడ్డి అలాంటి రాజకీయాలు చేయడని ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం తపించే నాయకుడని భేషరతుగా పోచారం కుటుంబనికి పోచారం శ్రీనివాస్ రెడ్డి కి బేషర తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏం సి వైస్ చైర్మన్ యమ రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు శశికాంత్ సందీప్ మాజీ ఎంపీపీ రఘు, కోరిమే రఘు, ఆరిఫ్,లాయక్, అవారి గంగారం చామకూర రాజు తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# భక్తజనసంద్రమైన బాసర ఆలయ క్షేత్రం

- **అమ్మవారికి భారీ ఆదాయం**
- **భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**చట్టం, బాసర :** భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో తెలంగాణ, మహారాష్ట్ర కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి కాకుండా పలు పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉండగా నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని చదువులమ్మ ఒడిలో శుక్రవారం బాసర ఆలయ క్షేత్రంలో భక్తులతో నిండినా నేలకొన్నది, అంతకుముందు సుదూర ప్రాంతాల నుండి రైలు బస్సు మార్గాన కాకుండా కొందరు తమ తమ ప్రత్యేక వాహనాలు తరలి రాగా ముందుగా పుణ్య నది గోదావరిలో స్నానాలు ఆచరించారు నది ఒడ్డున గల మూడు ఘాట్లు కూడా భక్తులతో పూర్తిగా నిండిపోయి కిటకిటలాడింది అనంతరం గోదావరి నది ఒడ్డున ఉన్న సర్వేశ్వర ఆలయాన్ని దర్శించు కొని నేరుగా భక్తులు అమ్మవారి దర్శనానికి బయలుదేరి అక్కడ క్యూ లైన్ లో నిలబడి కొందరు తమ తమ చిన్నారులకు అక్షర శ్రీకారాలు సిద్ధంగా మరికొందరు కుంకుమార్చన స్పెగ్ర దర్శనం అభిషేక సేవలు పాల్గొని భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు శుక్రవారం అమ్మవారి జన్మదినం అయిన మూల నక్షత్రం మంచి రోజు కావడంతో అదే విధంగా గుడ్ ఫ్రైడే సెలవు దిన్ రావడంతో భక్తులు నుండి భారీ సంఖ్యలో నెలకొంది ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కొందరు వీఐపీలు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మహా మంగళహారతి తీసుకొని పునీతులైన భక్తులు అన్నదాన ప్రసాదంలో పాల్గొని నేరుగా ఆలక్షేత్రంలో వెలసిన చిరు దుకాణాలను ఎక్కడ చూసినా భక్తుల సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ అధికారులు పంచడం మేరకు 20వేల పైన భక్తులు అమ్మవారిని దర్శించుకోగా తమ తమ కానుక రూపంలో ఉంగరం వెండి కుండీలలో వేయగా ఆలయంలో ఉన్న అతిథి గృహాలు, లడ్డు ప్రసాదాల నుండి వచ్చినటువంటి మొత్తం ఆదాయం అమ్మవారి అభిషేకం అక్షరాభ్యాసములు



ప్రసాదాలు వివిధ పూజల ఆదాయం రూ.10,40,845/ అక్షరాల పది లక్షల నలభై వేల ఎనిమిది వందల నలభై ఐదు రూపాయలు ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు ఒక ప్రకటనలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఐకేపీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యానికి చిరుజల్లులతో వరి ధాన్యం తడిసి ముద్దయి అన్నదాత బతుకులు అగమ్యగోచరం మారుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నెల రోజులు గడుస్తున్న అన్నదాతలకు నీరు, నీడ ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. కొనుగోలు కేంద్రాలను సందర్శించే అధికారులకు సకల మర్యాదలు టెంట్లు, నీరు ఏర్పాట్లు చేస్తున్నారు. అన్నదాతలకు ఈ సౌకర్యాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులపై మండిపడ్డారు. అరుగులాల పండించిన వరి ధాన్యము ఎండబెట్టి నెలలు గడుస్తున్న గోనె సంచులు అందుబాటులో లేక చిరుజల్లులకు తడిసి ముద్దాయి, అన్నదాతలు ఇబ్బంది పడుతున్నా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చూసిన పాపాన లేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో కొన్ని గొనె సంచులు అందుబాటులో ఉన్న పెద్ద రైతులకు మాత్రమే అందుతున్నాయని చిన్న రైతులను పట్టించుకునే నాధుడు కరువైనరని రైతులు ఆగ్రహం చెందారు. ఇప్పటికైనా ఐకెపి, పిఏసిఎస్ సిబ్బంది రైతు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి గోని సంచులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నదాతలు కోరారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ శుక్రవారం నియోజకవర్గం లోని శుక్రవారం మంచి ముహూర్తం ఉండడంతో పెళ్లి సందడిలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే నూతన వధూవరుల దంపతులను ఆశీర్వదించి అక్షంతలు వేసి వారికి నిండు నూరేళ్లు సుఖ శాంతులతో మీ దంపత్య జీవితం గడపాలని కోరుతూ దివ్యమైన ఆశీస్సులను అందించారు. వీరి వెంట భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేవలో అంకితభావానికి గౌరవం...
# డాక్టర్ వెంకన్న బాబుకు విశిష్ట పురస్కారం



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ప్రముఖ సామాజిక వేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ తరఫున ఆయనకు ఈ గౌరవం కలిగింది. భాగ్యనగరంలోని నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలోనీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఏషియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ,స్ఫూర్తి అకాడమీ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. లైన్స్ క్లబ్, నేషనల్ హ్యూమన్ రైట్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కన్స్యూమర్ ఫోరం ద్వారా సామాజిక సేవ, వైద్య సేవలు, జర్నలిజం, యువత అభివృద్ధి వంటి విభాగాల్లో డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించామని నిర్వాహకులు తెలిపారు. కరోనా సంక్షోభ సమయంలోను పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వెంకన్న బాబు సేవలు ప్రశంసనీయం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ...డాక్టర్ వెంకన్న బాబు సేవా దృక్పథం, ప్రజల పట్ల నిబద్ధత, విలువలతో కూడిన జీవనశైలి ఆయనను ఈ గౌరవానికి అర్హుడిగా చేశాయని పేర్కొన్నారు.డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు స్పందిస్తూ....ఇన్నేళ్లుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ రూపంలో గుర్తింపు రావడం సంతోషంగా ఉంది అని,ప్రతి ఒక్కరూ తమ తమ స్థాయిలో సామాజిక బాధ్యతను పంచుకుంటూ పని చేస్తే సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన యూనివర్సిటీకి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ పై పోలీస్ కళాబృందంచే అవగాహన



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కమిషనరేట్ పోలీస్ కళాబృందంచే ట్రాఫిక్ రూల్స్ పై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి బస్టాండ్ వద్ద రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగు అనర్థాలు, సీటు బెల్టు ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం తదితర అంశాలపై చక్కటి సన్నివేశం, పాటల రూపంలో వివరించారు.ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్సై రవికాంత్ లు మాట్లాడుతూ... సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, హెల్మెట్ అవశ్యకతను తెలియజేశారు. బస్‌లలో ప్రయాణం చేసేటపుడు కిటికీల నుంచి చేతులు బయట పెట్టరాదని, లైసెన్సు లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. సిగ్నల్‌స్‌ను చూసి రోడ్డు దాటాలని, వాహనం నడిపేటపుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. కళాబృందం ప్రదర్శించిన సన్నివేశాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# జహీరాబాద్ పార్లమెంట్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ...



**చట్టం జుక్కల్:** శుక్రవారం రోజు గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన జహీరాబాద్ పార్లమెంట్ సమీక్షా సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు తప్పవని అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో వేగం పెంచాలని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్ గారు, విశ్వనాథన్ , మంత్రులు దామోదర రాజనర్సింహ , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , మాజీ మంత్రి డా. గీతా రెడ్డి , ఎమ్మెల్యేలు, కంటెస్టింగ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులకు న్యాయం జరగాలి ఎమ్మెల్యేకు టీడీపీ నాయకుల వినతి



**చట్టం :శంకరపట్నం :** మానకొండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పథకం, రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు మోరే ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శంకరపట్నం మండల కేంద్రంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హులైన నిరుద్యోగులను గుర్తించాలని ఈ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను కొన్ని గ్రామ పంచాయతీలలో ఇప్పటికీ ప్రదర్శించలేదని, దీంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారుల జాబితాలను వెంటనే గ్రామ పంచాయతీలలో ప్రదర్శించాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.అంతేకాకుండా, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారిలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన నిరుపేద నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.ఈ మేరకు మానకొండూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి తక్షణమే డబుల్ బెడ్రూమ్ ఇళ్లను, రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రయోజనాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇల్లు, ఎలాంటి తప్పులు దొర్లిన స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సరి చేసుకోవాలని తెదేపా నాయకులు అన్నారు

# శరవేగంగా సాగుతున్న ఆలయ నిర్మాణ పనులు

- **నిర్మాణానికి మేము సైతం అంటూ ముందుకు వస్తున్న దాతలు**
- **కొండపైన కొలువవుతున్న శ్రీ శివ భక్త మార్కండేయుడు**
- **దాతలు వస్తు,ధన రూపేనా కానుకల సమర్పిస్తున్నారు**



**చట్టం గాంధారి:** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని నారాయణగిరి కొండపైన మార్కండేయ శివలింగ ఆలయం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆలయాన్ని నిర్మించేందుకు ఆలయ కమిటీ సభ్యులు శక్తికి మించి అహర్నిశలు పాటుపడి మార్కండేయని ఆశీర్వాదంతోనే ఈ పనులు ఇంత చకచక జరుగుతున్నాయని అంతేకాకుండా ముఖ్యంగా మార్కండేయ శివలింగ ఆలయానికి ఉడత భక్తిగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తమ వంతు వస్తు ధన రూపేనా సేవలు చేస్తున్న ప్రతి ఒక్కరికి మార్కండేయని ఆశీర్వాదం ఉంటుందని పద్మశాలి సంఘం అధ్యక్షుడు బండి రాజులు అన్నారు. దాతల ప్రోత్సలంతోటే ఇంతలా శరవేగంగా పనులు అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని ఆలయ నిర్మాణానికి ఇంకా డబ్బులు వెచ్చించాల్సిన అవసరం ఉందని స్వామివారి కృపకు పాత్రులు అయ్యే వారు తమ తమ శక్తి మేరకు ఉడత భక్తిగా స్వామి వారి పేరున వస్తున్నాను వస్తు, ధన రూపేనా సమర్పించవచ్చని అన్నారు. ప్రస్తుతం ఆలయంలో గ్రానైట్ పనులు జరుగుతున్నాయని ఇంకా ప్రారంభానికి మే, నెల 12 13 14 మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా మార్కండేయ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఆలయ నిర్మాణం కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఆలయ కమిటీ సభ్యులను ప్రతి ఒక్కరిని పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా బారడి పోచమ్మ పండుగ.....



**చట్టం మద్నూర్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు బారడి పోచమ్మ వార్షికోత్సవ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. బారడి పోచమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామంలోని ప్రజలంతా ఇంటింటా నైవేద్యాలు బోనాలు సమర్పించారు. బారడి పోచమ్మ వార్షికోత్సవానికి బాజా భజంత్రీలతో మొట్టమొదట బోనాల నైవేద్యం ధూప దీప నైవేద్య పూజారిగా సేవలందిస్తున్న సందూర్వార్ శంకర్ ఇంటి నుండి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ ఉత్సవాలకు ఆలయ భూమి యజమాని తూమువార్ రామ్ కిషన్, నైవేద్యాలు సమర్పించే భక్తుల కోసం టెన్త్ ల సౌకర్యం ఏర్పాటు చేయించారు. వార్షికోత్సవానికి తానంటూ ముందుంటూ కావలసిన ఏర్పాట్లు ఖర్చులు సమర్పించినట్లు తెలిపారు. బారడి పోచమ్మ అంటే ప్రతి ఇంటి కుటుంబీకులు నైవేద్యాలతో బోనాలతో ఆలయానికి చేరుకొని నైవేద్యాలు సమర్పించారు. బారడి పోచమ్మ వార్షికోత్సవం సందర్భంగా ఇంటింట పండుగ జరుపుకున్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేసే వరకు వెనకడుగు వేయం

- **బీజేపీ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే ముస్లిం లను ఇబ్బంది పెడుతుంది**
- **ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ముస్లిం ల శాంతియూత ర్యాలి**

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** వక్ఫ్ సవరణ చట్టం రద్దు అయ్యే వరకు వెనకడుగు వేసేది లేదని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నాయకులూ, తంజీమ్ అధ్యక్షులు ఏజాజ్ హాఫిజ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రం లో చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ముస్లిం సమాజం ఆధ్వర్యంలో భారీ శాంతియూత ర్యాలీ నిర్వహించారు. బస్ స్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ విక్టరీ చౌరస్తా నుండి ఇక్బాల్ మినార్ వరకు కొనసాగింది. ర్యాలీ అనంతరం వారు మాట్లాడుతూ 2014 లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముస్లిం లను ఉద్దేష్య పూర్వకంగానే ఇబ్బంది పెడుతుందని మండిపడ్డారు. ఇప్పటి వరకు ముస్లిం సమాజానికి ఇష్టం లేకుండానే వారి కి వ్యతిరేకంగా అనేక చట్టాలు తెస్తున్నారన్నారు. గతంలో త్రిబుల్ తలాక్, ఎన్ ఆర్ సి, సి ఏ ఏ లాంటి చట్టలను తేవడం ఇబ్బంది పెట్టడం చేసిందని అన్నారు. ఇప్పుడేమో ముస్లిం ల ఆస్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బిల్లు వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ చట్టం రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులను కాల రాస్తుందని మండిపడ్డారు. బీజేపీ ఫాసిస్ట్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుండి మైనారిటీ ల పై దౌర్జన్యాలు పెరిగిపోయాన్నారు. వక్ఫ్ చట్టం రద్దు చేసే వరకు తగ్గేది లేదని..ప్రాణాలు అర్పించడానికి కూడా వెనుకాదబోమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యమాలు చేయడుతామని తెలిపారు. కార్యక్రమంలో జమయితే ఉలేమా అధ్యక్షులు ముఫ్టీ సలాం, వివిధ సంస్థల పెద్దలు, వక్తలు, యువత పాల్గొన్నారు.




# ధర్పల్లి లో గాలివాన బీభత్సం రాలిన మామిడికాయలు



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం గాలివాన బీభత్సరం సృష్టించడంతో ,చేతికి వచ్చిన మామిడి పంట పూర్తిగా రాలిపోయిందని ,గ్రామ రైతులు వాపోయారు దీంతోపాటు వడ్లు కొనుగోలు కేంద్రాలకు తరలించినవి తడిసిపోయాయని, అక్కడక్కడ చెట్లు చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఇటీవల తరచూ గాలివాన బీభత్యాలతో చేతికి వచ్చిన మామిడి పంట పూర్తిగా రాలిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు లబోదిబోమంటున్నారు.రాలిన మామిడికాయలకు దెబ్బలు తగిలి పగిలిపోవడంతో వాటిని మార్కెట్కు తరలించినప్పటికీ కొనేవారు ముందుకు రావడం లేదని,రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ముగ్గురు దొంగలను అరెస్టు



**చట్టం ,ముస్తా బాద్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ లో ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ మొగిలి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో శుభోధయ సమైక్య సంఘం అధ్యక్షురాలు దేవిక అనే మహిళా ఐచర్ ట్రాక్టర్ తో పాటు కాజా కుట్టు మిషన్ చోరీకి గురైందని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు. స్థానిక ఎస్సై గణేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా సీఐ సాంకేతిక పరిజ్ఞానంతో ముగ్గురు నిందితులు అయినటువంటి ముస్తాబాద్ కు చెందిన మహమ్మద్ షాదుల్లా, దావీరెడ్డి నరేందర్ రెడ్డి, సిద్ధిపేటకు చెందిన మహమ్మద్ సమీర్ లను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద ఒక ఐచర్ ట్రాక్టర్ తో పాటు కాజా కుట్టు మిషన్ స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి ఉపయోగించిన ఒక ద్విచక్ర వాహనం, కారు, మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసి ముగ్గురిని రిమాండ్ కు తరలించామని సీఐ మొగిలి తెలిపారు. వీరికి సహకరించిన రావూరుకుల గ్రామానికి చెందిన మల్లేశం పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ ముగ్గురు నిందితులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. నిందితులను చాకచక్యంగా ఎస్సై గణేష్, హెడ్ కానిస్టేబుల్ బాల్ నర్సయ్య, కానిస్టేబుల్ రాజశేఖర్, కాశీం లను పట్టుకున్న ముస్తాబాద్ పోలీస్ సిబ్బందిని సిఐ మొగిలి అభినందించారు.

# ఆర్టిఐ నేత కు పరామర్శ



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్,చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ఇటీవల జమ్మికుంట నుండి ఎల్లారెడ్డి పల్లెకి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమా దానికి గురై జమ్మికుంట ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఎల్లారెడ్డి పల్లెలోని తమ స్వగృహంలో కోలుకుంటున్నాడన్న విషయం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని శుక్రవారం రోజున బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు తెలియజేశారు. హైదరాబాద్ నుండి చరవాహిణి ద్వారా వెంకటేశ్వర్లు తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ సామాజిక స్పృహతో సమాజ సేవ చేస్తున్న చర్లపల్లి వెంకటేశ్వర్లు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్టిఐ సభ్యుడు జగన్మోహన్రావు, పిడిసిల్ల మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎండి రఫీ, మాజీ వార్డ్ మెంబర్ మాదం సురేష్, మొగుళ్ళపల్లి మండల కమిటీ ఆర్టిఐ సభ్యుడు పున్నం, తిరుపతి తదితరులు పరామర్శించారు.

# 20 నుంచి గురుపరంపర సంస్కార ఆవాస శిబిరం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఋషి ప్రభాకర్ విద్యా కేంద్ర ఆధ్వర్యంలో సిద్దిపేట పరిసర ప్రాంతాల్లో గురుపరంపర సామూహిక ఉపనయన సంస్కార ఆవాస శిబిరం నిర్వహించనున్నట్లు ఋషి ప్రభాకర్ విద్యా కేంద్ర సభ్యుడు, సిద్ధ సమాధి యోగ బ్రహ్మోపదేశకులు డా.దయాకర్ ఆచార్య తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 20 నుంచి 29 వరకు ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, పది రోజుల పాటు జరిగే ఈ క్యాంపులో ఏడు సంవత్సరాల పిల్లల నుంచి 14 సంవత్సరాల పిల్లల వరకు చేరవచ్చన్నారు. పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాల గురించి ఈ క్యాంపులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలకు సాహసోపేతమైన శిక్షణ కార్యక్రమాలు చేయడంతో పాటు సృజనాత్మకతతో కూడిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ఈ క్యాంపు ప్రత్యేకత అన్నారు. పూర్తిగా వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన శిక్షణను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర ఆలయంలో మండల పూజ



**చట్టం మోర్తాడ్ :** మోర్తాడ్ మండలం ధర్మోరా గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం మండల పూజ అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త ముస్కు అనూప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అరుణ్ కుమార్ శర్మ సూచనలతో వేద పండితులు అవధాని రాజేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి యజ్ఞాలు హోమాలు జరిపించామన్నారు. స్వామి వారికి విశేషంగా గౌరీ గణపతి ఆరాధన, స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహ వాస్తు క్షేత్రపాలక సర్వతోభద్ర మండప యోగిన్యా ఇత్యాది మండప దేవత ఆరాధన, విశేషమైన స్వామివారి ప్రతిష్టంగా దేవాలయ పరివార దేవత మూలమంత్ర హోమాలు వైదిక పద్ధతిలో నిర్వహించామన్నారు. ఆలయ ధర్మకర్త ముస్కు అనూప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవంలో గ్రామ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించే కుట్ర

- ఎంఐఎంను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయి
- ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు ఎందుకు పోటీ చేయట్లేదు?
- తెలంగాణలో జెండా ఎగురవేయాలని మజ్లిస్ భావిస్తోంది
- చాపకింద నీరులా అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో విస్తరిస్తున్నది
- ఆ పార్టీకి బీఆర్ఎస్, కాంగ్రెస్ 'జీ హుజూర్' అంటున్నాయి
- రాష్ట్ర ప్రజలు చైతన్యంతో ఆలోచించకపోతే మళ్లీ రజాకార్ల నాటి పరిస్థితులు వస్తాయి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన కామెంట్స్



**చట్టం, బేగంపేట:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు జవాబివ్వాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం బేగంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికపై నిర్వహించిన బీజేపీ సన్నాహక భేటీలో ఆయన మాట్లాడారు. మజ్లిస్‌కు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. తమ పార్టీని ఓడించే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయని విమర్శించారు. బీజేపీని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్.. మజ్లిస్ కనుసన్నల్లో ఉన్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఎందుకు పోటీ చేయడం లేదో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు ఎందుకు బరిలో దిగడం లేదు? మూడు కుటుంబ పార్టీలు కుమ్మక్కై బీజేపీని ఓడించాలని చూస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉన్నచోటే బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే ఈ నగరం అభివృద్ధి చెందుతుంది. మోదీ చేస్తున్న కృషి వల్లే ఇక్కడికి పరిశ్రమలు వస్తున్నాయి. హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ ఒక్కటే కాదు.. అంబర్ పేట, ఖైరతాబాద్, నాంపల్లి కూడా నగరంలో భాగమే. కాంగ్రెస్ పార్టీ పట్ల ఎలా ఉండాలనే దానిపై కేటీఆర్ సర్టిఫికెట్ బీజేపీకి అవసరం లేదు' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

**ఆ మూడు పార్టీల సిద్ధాంతం ఒక్కటే..**

ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ 'జీ హుజూర్' అంటూ సలాం కొడుతున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. ఆ పార్టీలు ఎంఐఎంకు అన్ని రకాలుగా అండగా ఉంటూ కొమ్ము కాస్తున్నాయన్నారు. బీజేపీని ఓడించాలనే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ తెర వెనుక కలిసి పని చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. బీజేపీపై ఆ మూడు పార్టీల సిద్ధాంతం ఒక్కటేనని.. ఒకే మాట మీద ఉంటాయన్నారు. తెలంగాణలో జెండా ఎగురువేయాలనే లక్ష్యంతో మజ్లిస్ ఉందని కిషన్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్రంలో చాపకింద నీరులా అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో విస్తరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

**మళ్లీ రజాకార్ల పాలన..**

రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ చేస్తోందని కిషన్ రెడ్డి వివరించారు. మజ్లిస్ పార్టీ, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే, మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి 'భూ భారతి'




**చట్టం, భూదాన్‌పోచంపల్లి:** భూ సమస్యల సత్వర పరిష్కారానికి 'భూభారతి' పరిష్కారం చూపుతుందని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యుడు భూమి సునిల్ అన్నారు. శుక్రవారం భూదాన్ జయంతి వజ్రోత్సవాల ప్రారంభోత్సవంలో భాగంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 'భూభారతి చట్టం'పై అవగాహన సదస్సులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూభారతి చట్టం 100 ఏళ్ల వరకు భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. అనంతరం పోచంపల్లి మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ప్రారంభించారు. నేతాజీ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో జై బాపూ, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం భూదాన్‌పోచంపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో జలాల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం లేదని, ప్రైవేట్ స్థలాన్ని లీజుకు తీసుకుని నడిపారన్నారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి జలాల్‌పూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రానికి మొట్టమొదటి సారిగా ఐదున్నర ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. కార్యక్రమాల్లో రైతు కమిషన్ సభ్యులు భవానిరెడ్డి, కడియం పరమేశ్వర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, ప్రొఫెసర్ తడక యాదగిరి, నాయకులు తడక వెంకటేష్, పాక మల్లేష్ యాదవ్, భారత లవకుమార్, కందాడి భూపాల్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, మద్ది అంజిరెడ్డి, దానయ్య, లాలయ్య, కొట్టం కరుణాకర్‌రెడ్డి, బోగ భానుమతి విష్ణు, ఏలె భిక్షపతి, మెరుగు శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల్లో గందరగోళం



**చట్టం, చొప్పదండి:** రేషన్ కార్డుల జారీలో గందరగోళం నెలకొంది. కొత్త, పాత కార్డులలో మార్పులు, చేర్పుల కోసం ప్రజాపాలనలో చాలా మంది దరఖాస్తులు చేసుకున్నారు. కొత్తగా వచ్చిన రేషన్ కార్డులో వివరాలు ఒక చోటుకి బదులు మరోచోట పేర్కొనడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చొప్పదండి మున్సిపల్ పరిధిలో 1200, మండలంలోని గ్రామాల నుంచి రెండు వేల మంది కొత్త, పాత కార్డులలో మార్పులు, చేర్పుల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నారు. అనేక సంవత్సరాల తరువాత రేషన్‌కార్డులు వస్తున్నాయని భావించిన వందలాది మందికి భంగపాటు తప్పలేదు. ఇటీవల కొత్త రేషన్‌కార్డులను జారీ చేస్తుండగా అనేకమంది కార్డులు గందరగోళంగా వచ్చాయి. కథ మళ్లీ మొదటికి రాగా ప్రజలు తిరిగి కార్డులను సవరించాలని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పెళ్లైన మహిళలు తమ పేర్లను అత్తారింటికి మార్చాలని దరఖాస్తులు చేసుకోగా సీన్ రివర్స్ అయ్యింది. భార్య అత్తారింటికి బదులుగా భర్తలను అత్తగారి కార్డుల్లోకి చేర్చారు. కొందరి రేషన్ కార్డుల్లో జిల్లాలు కూడా మారిపోయాయి.

**ఆధార్ అనుసంధానంతో గందరగోళం**

ప్రజాపాలనలో రేషన్ కార్డుల దరఖాస్తులు చేసుకోవడానికి గ్రామ పంచాయతీలలో ప్రత్యేకఏర్పాట్లు చేశారు. దరఖాస్తులను గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణంలో మున్సిపల్ సిబ్బంది ఆధార్ నంబర్‌తో లాగిన్‌లో అప్లోడ్ చేశారు. రేషన్‌కార్డులకు ఆధార్ అనుసంధానంతో అక్కడి కార్డులు ఇక్కడ, ఇక్కడి కార్డులు అక్కడ వచ్చినట్లు తెలుస్తోంది. భార్య ఆధార్ నంబర్‌ను లాగిన్‌లో అప్‌లోడ్ చేయగానే పాతకార్డుకు అనుసంధానమైనట్లు చెబుతున్నారు. గతంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో దరఖాస్తులను అప్‌లోడ్ చేయగా ఎలాంటి తప్పులు జరుగలేదు. కాగా రేషన్‌కార్డులు అత్తగారి ఇంటికి మారడంతో కొందరు రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హత కోల్పోయారు. రేషన్ కార్డులో తప్పుల కారణంగా యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసు కోలేకపోయారు. తమ కార్డులో తప్పుల సవరణల కోసం లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వెంటనే తమ కార్డులను సవరించాలని కోరుతున్నారు.

## రైతుల ఇబ్బందులు తీరేలా..



**చట్టం, పిఠాపురం:** సాగునీటి సరఫరాలో రైతులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేలా క్లోజర్, వరద పనుల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతోం ది. ఇప్పటికే ఇరిగేషన్ అధికారులు ఇందుకు సం బంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించగా, వారం రోజుల్లో వీటికి ఆమోదం లభించ నుంది. వైసీపీ అయిదేళ్ల పాలనలో కాలువల నిర్వహణ, క్లోజర్ పనులకు పైసా విదల్చకపోవడంతో సాగునీటి వ్యవస్థ నిర్వీర్యమైంది. అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వంలో పనుల నిర్వహణకు ముందస్తుగానే కార్యాచరణ సిద్ధం చేసి కాలువలకు నీటి విడుదల నిలిపివేయగానే పనులను ప్రారంభించేందుకు సమాయాత్తమవుతున్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ నెలల్లో పంటకాలువలకు సాగునీటి సరఫరా నిలిపివేసి తిరిగి జూన్ లో విడుదల ప్రారంభిస్తారు. కాలువలు మూసివేసి తిరిగి తెరిచే మధ్య కాలాన్ని క్లోజర్‌గా పరిగణించి ఆ సమయంలో కాలువల నిర్వహణకు అవసరమైన పనులు, కట్టడాలు, కళింగల్స్, రెగ్యు లేటర్లు, ఇతర సాగునీటి నియంత్రణ వ్యవస్థలకు మరమ్మతులు నిర్వహించడం, కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, పూడికలు తొలగించడంతో పాటు చివరి ఆయకట్టు వరకూ సాగునీటి సరఫరాకు అవసరమైన పనులను నిర్వహిస్తారు. వీటి ని క్లోజర్ పనులుగా వ్యవహరిస్తారు. ఇవి ప్రతి ఏటా నిర్వహిస్తేనే సాగునీటి సరఫరా సక్రమంగా సాగుతుంది. అయితే గత అయిదేళ్ల వైసీపీ పాలనలో క్లోజర్ పనుల నిర్వహణను గాలికి వదిలేశా రు. ఫలితంగా సాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తమైంది. ఆ సమయంలో వచ్చిన వరదలకు అరకొరగానే పనులు నిర్వహించారు. దాని ఫలితంగా గత ఖరీఫ్, రబీ సమయాల్లో రైతులు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొన్నారు. ఈసారి ఆ పరిస్థితి ఏర్పడ కుండా ఉండేందుకుగానూ క్లోజర్ పనులకు కూట మి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ముం దుగానే ఇరిగేషన్ అధికారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుంది. కాలువలు మూసివేసే సమయానికి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టింది. వాస్తవానికి గత ఏడాది ఏలేరు, సుద్దగడ్డ, తాండవకు వచ్చిన వరదల కారణంగా ఏలేరు, తాండ వ, పంపా, పీబీసీ కాలువలకు కాకినాడ జిల్లాలో భారీగా గండ్లు పడ్డాయి. పిఠాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు, పెద్దాపురం, తుని, కాకినాడ రూరల్ నియోజకవర్గాల పరిధిలో రూ.25 కోట్ల వ్యయంతో 280 పనులను నిర్వహించాలని వరదలు తగ్గగానే ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదించారు. ఇందులో అత్యవసరంగా చేపట్టాల్సిన గండ్లు పూడ్చివేత, ఇతర పనుల నిర్వహణకు రూ.5.50కోట్లను గత అక్టోబరులో మంజూరుచేయగా ఆ నిధులతో రెండు విడతలుగా 67 పనులు నిర్వహించారు. ఇప్పుడు రూ.19.50 కోట్ల వ్యయంతో 213 పను ల నిర్వహణకు ప్రతిపాదనలు పంపారు. అలా గే కాలువలు, రెగ్యులేటర్లు, స్లూయిజ్‌లు, కళింగల్స్ నిర్వహణ, మరమ్మతులు, గుర్రపుడెక్క, పూ డిక తొలగింపులు వంటి పనులకు రూ.8 కోట్ల వ్యయంతో 199 పనులను ప్రభుత్వం ఆమోదం కోసం పంపారు. వరద సంబంధిత పనులతో పాటు క్లోజర్ పనులకు వారంలోపే ఆమోదం వస్తుందని ఇరిగేషన్ వర్గాలు చెబుతున్నాయి.

## వైద్యం అందితే బా'గుండె'...




**చట్టం కాకినాడ :** కాకినాడ జీజీహెచ్‌లో పనిచేసే ఓ పెద్ద డాక్టరమ్మకు రెండు రోజుల కిందట ఓ రాత్రి వేళ సడన్‌గా హార్ట్ స్ట్రోక్ వచ్చింది. వెంటనే ఆమెను ఆగమేఘాల మీద కాకినాడలో ఓ పేరున్న ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడి వైద్యు లు ఈసీజీ, టూడీ ఎకోటెస్ట్‌లు, యాంజియోగ్రామ్ ఇలా అత్యాధునిక పరికరాలతో రకరకాల టెస్టులు చేసి, చివరికి స్టంటు వేశారు. ఐసీయూ రూమ్‌లో ఉంచారు. ఆమె ఆర్థికంగా స్థితిమంతురాలు కావడం, ఎంతోమంది పేదలకు వైద్య సేవలందించే పెద్దాసుపత్రిలో పెద్ద డాక్టరమ్మ కావడంతో అన్నీ క్షణాల్లో అందాయి. ఆమెకు ఎటువంటి అపాయం లేదని, విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అయితే ఎన్నో ఏళ్లుగా ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఈ వైద్య నిపుణురాలు ఎంతోమందికి వైద్యం చేసి ప్రాణాలు నిలిపిన కాకినాడ జీజీహెచ్‌ను వదిలి ప్రైవేటు ఆసుపత్రిని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇదంతా ఎందుకంటే... కాకినాడ జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి.. దశాబ్దాల తరబడి ఎంతో మందికి ఎన్నో రకాల వైద్య సేవలందిస్తోన్న అతి పెద్ద ఆసుపత్రి.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులే కాదు.. అటు పశ్చిమ గోదావరి జిల్లా వాసులు కూడా ఇక్కడికి వైద్యం కోసం వస్తుంటారు. ఎందుకంటే ఈ ఆసుపత్రి అంటే అంత నమ్మకం.. నిష్ణాతులైన వైద్యులు ఉంటారని, మెరుగైన వైద్యం అం దించి.. ప్రాణాలు నిలబెడతారనే గట్టి విశ్వాసం. సుమారు వెయ్యికిపైగా ఇన్‌పేషంట్లు ఉండే ఈ ఆసుపత్రిలో సుమారు 500కి పైగా వైద్యులు ఉన్నారు. వారిలో ప్రత్యేక వైద్య నిపుణులు కూడా ఉన్నారు. అందుకే చుట్టు పక్కల ప్రాంతాల ఆసుపత్రి వారు కూడా అత్యవసర కేసులను ఇక్కడికే రిఫర్ చేస్తారు. ఇంత పేరున్న ఆసుపత్రిలో సామాన్యులకు సరైన వైద్యం సకాలంలో అందడం లేదని జనమెరిగిన సత్యం. ఈ ఆసుపత్రిలోని గుండె వ్యాధుల విభాగం గురించి తెలుసుకోవాలంటే కాస్త గుండె నిబ్బరం చేసుకుని చదవక తప్పదు. ఈ విభాగంలో ప్రస్తుతం ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ మాత్రమే ఉన్నారు. ఇటీవల ఒక అ సోసియేట్ ప్రొఫెసర్‌ను నియమించినా విధుల్లోకి చేరలేదు. ప్రొఫెసర్‌తోపాటు మరో రెండు పోస్టులు ఖాళీ గా ఉన్నాయి. ప్రస్తుతం మెడికల్ విభాగానికి చెందిన హెచ్‌వోడీయే ఈ గుండె వ్యాధుల విభాగాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఇద్దరు వైద్యులు, పీజీలు సేవలందిస్తున్నారు. ప్రాథమిక పరీక్షలు చేసినా శస్త్రచికిత్సలు, స్టంట్లు వేయడంవంటి పరిస్థితులు ఇక్కడ లేవు.

## విద్యుత్‌శాఖ ద్వారా వేతనాలు చెల్లించండి



**చట్టం, గుణదల:** విద్యుత్ సంస్థల్లో ఉన్న దళారీ వ్యవస్థను రద్దు చేయాలని, విద్యుత్‌శాఖ ద్వారా వేతనాలు చెల్లించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఏపీ విద్యుత్‌శాఖ కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి పుట్లూరి నాగార్జున కోరారు. నగర పర్యటనకు వచ్చిన మంత్రిని శుక్రవారం సంఘం నేతలు కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 26వేల మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని తెలిపారు. సంస్థనే నమ్ముకుని పనిచేస్తున్న వారికి వైద్య సదుపాయాలు, పదవీ విరమణ చేసే వారికి టెర్మినల్ బెనిఫిట్స్ లభించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. పలు చోట్ల వాచ్‌మెన్లు లేకుండా ఆపరేటర్లు ఒక్కరే వి ధులు నిర్వహిస్తున్నారని ఇది చాలా ఇబ్బందిగా ఉందన్నారు.

## భూ ఆధార్‌కు కసరత్తు




**చట్టం, సిరిసిల్ల:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మరిన్ని సేవలు అందించే దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం సాగుదారుల లెక్క పక్కాగా ఉండే విధంగా ఆధార్ కార్డుల తరహాలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన భూఆధార్(ఈఫార్మర్ రిజిస్ట్రీ కార్డులు) అందించాలని నిర్ణయించింది. ఈఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో ప్రతి రైతులకు 11అంకెల విశిష్ట సంఖ్యలో కార్డులు జారీ కానున్నాయి. వ్యవసాయ రంగంలో సంక్షేమ పథకాలు లబ్ధికి ప్రామాణికంగా ఉండే విధంగా పట్టాదారు పాసు పుస్తకం కలిగిన ప్రతి రైతుకు భూ ఆధార్ కార్డులను అందించనున్నారు. ప్రతి రైతు కార్డును పొందాల్సిన అవసరం ఉంది. ఈనెల 22 నుంచి కేంద్ర ప్రభుత్వం కార్డులు అందించే దిశగా చర్యలు చేపట్టింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈఫార్మర్ రిజిస్ట్రీ కార్డులు 1.10 లక్షల మంది రైతులు అందుకోనున్నారు.

**రైతు వేదికల ద్వారా ఈ-ఫార్మర్ రిజిస్ట్రీ**

వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం ఐదేండ్లకు ఒకసారి గణాంకాలు చేపడుతూ వ్యవసాయ పరిస్థితులను అంచనాలు వేసి కొత్త విధానాలను రూపకల్పన చేస్తుంది. ఈ క్రమంలోనే వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో రైతులకు గుర్తింపు ఇచ్చే విధంగా ఈనెల 22 నుంచి ఈఫార్మర్ రిజిస్ట్రీ కార్డులను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతు వేదికల ద్వారా అందించనున్నారు. పైలట్ ప్రాజెక్ట్‌గా మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో చేపట్టిన ఈఫార్మర్ రిజిస్ట్రీ కార్డుల జారీ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలోని భూయజమానులతో పాటు కౌలు రైతులకు సైతం జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ అగ్రి స్టాక్ ప్రాజెక్ట్ పేరిట అమలుచేయబోతున్న ఈ ప్రాజెక్ట్ కోసం స్టేట్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటుచేశారు. వెబ్‌ల్యాండ్ డేటా ఆధారంగా జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా కార్డులను అందిస్తారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 57రైతు వేదికలు ఉన్నాయి. రుద్రంగి మండలంలో రెండు, చందుర్తిలో 5, వేములవాడ రూరల్‌లో 3, బోయినపల్లిలో 4, వేములవాడలో 2, సిరిసిల్లలో 2, కోనరావుపేటలో 6, వీర్నపల్లిలో 2, ఎల్లారెడ్డిపేటలో 5, గంభీరావుపేట 6, ముస్తాబాద్‌లో 5 తంగళ్లపల్లిలో 6, ఇల్లంతకుంటలో 7 రైతు వేదికలు ఉన్నాయి. వీటితో పాటు ఇంటర్‌నెట్ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసి రైతుల వివరాలను నమోదు చేస్తారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 22న ప్రారంభించనున్నారు. రైతులు మండల విస్తరణ అధికారులు, లేదా వ్యవసాయ అధికారులు నమోదు చేస్తారు. రైతు మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. ఈ నంబర్‌ను సిబ్బందికి తెలియజేస్తే 11 అంకెల ప్రత్యేక గుర్తింపు నంబర్ వస్తుంది. రైతులకు అందించే కార్డు ద్వారా భూ కమతాలకు విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. భూ యజమాని వివరాలు, విస్తీర్ణం, వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు. ఆక్రమణలు, అక్రమ కట్టడాలను నివారించడానికి సహాయపడుతుంది. భూములను బ్యాంకింగ్ బీమా సంస్థలతో తేలిగ్గా అనుసంధానం చేయవచ్చు. అన్ని సంక్షేమ పథకాలకు యూనిక్ కోడ్ తప్పనిసరి కానుంది. కిసాన్ క్రెడిట్ కార్డుగా కూడా వాడుకోవచ్చు.

## భువనగిరి ఖిల్లా రోప్‌వేకు టెండర్లు ఖరారు




**చట్టం, భువనగిరి టౌన్:** భువనగిరి ఖిల్లా రోప్‌వే పనులకు టెండర్ల గ్రహణం వీడింది. రెండు ప్యాకేజీలుగా పిలిచిన టెండర్లలో రోప్‌వే పనులకు సంబంధించిన టెండర్లు ఖరారయ్యాయి. మిగతా పనులకు సంబంధించిన టెండర్‌కు ఈ నెల 25వ తేదీతో బిడ్ల దాఖలు గడువు పూర్తికానుంది. స్వదేశీ దర్శన్ 2.0కు ఎంపికైన భువనగిరి ఖిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.100కోట్లు కేటాయించింది. ఈ మేరకు మొదటిదశలో రూ.56.81కోట్లు విడుదల కాగా, ఆ నిధులతో రోప్‌వే సహా ఇతర అభివృద్ధి పనులకు ఒకే ప్యాకేజీగా ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్ షిప్ (పీపీపీ) విధానంలో రాష్ట్ర పర్యాటకశాఖ మార్చి మూడో వారంలో టెండర్లు పిలిచింది. కానీ అం చనాల రూపకల్పనలో వాస్తవికత లోపించిందనే కారణంతో కాంట్రాక్టర్లు టెండర్ బిడ్స్ దాఖలు చేయలేదు. దీంతో అవే నిధులతో పనుల అంచనాల ను సవరించి రోప్‌వే ఒక ప్యాకేజీగా, మిగతా పనులను మరో ప్యాకేజీగా విభజించారు. ఈ మేరకు రోప్‌వే కోసం పిలిచిన టెండర్లను ఈ నెల 3న తెరవగా, రూ.18.05కోట్లతో కోల్‌కత్తాకు చెందిన ఏజెన్సీ ఈపనులను దక్కించుకుంది. మిగతా రూ.38.76కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన ఖిల్లాపై కోటగో డ,కట్టడాల మరమ్మతులు, రెస్టారెంట్లు, ఖిల్లా ముఖ ద్వారం, ప్రస్తుత టికెట్ కౌంటర్ ఆధునికీకరణ తదితర అభివృద్ధి పనుల ప్యాకేజీ టెండర్ గడువు ఈ నెల 25తో ముగియనుంది. అయితే రాష్ట్రంలోనే మొట్టమొదటగా భువనగిరి ఖిల్లా పైకి నిర్మిస్తున్న రోప్‌వే పనులకు టెండర్లు ఖరారు కావడంతో స్థానికులతో పాటు పర్యాటక ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అంచనాల్లో తేడాలతోనే పనుల్లో జాప్యం**

భారీ వ్యయంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భువనగిరి ఖిల్లా అభివృ ద్ధి పనుల ప్రతిపాదనల రూపకల్పనలో తేడాలతోనే పనుల ప్రారంభంలో జాప్యం నెలకొన్నట్టు పలువురు పేర్కొంటున్నారు. స్వదేశీ దర్శన్ 2.0కు భువనగిరి ఖిల్లా ఎంపికైన వెంటనే పలువురు రాష్ట్ర, కేంద్ర ఉన్నతాధికారు లు పలుమార్లు ఖిల్లాను సందర్శించి చేపట్టాల్సిన పనులపై సమీక్షించి డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) రూపొందించే బాధ్యతను ఓ ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థకు అప్పగించారు. ఈ మేరకు ఆ సంస్థ బృందం పదుల సార్లు ఖిల్లాను సందర్శించి పలువురితో చర్చించి డీపీఆర్‌ను రూపొందించింది.

## రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్




**చట్టం, ఎల్లారెడ్డిపేట:** భారత రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి, సింగారం, కోరుట్లపేట గ్రామాల్లో స్థానిక నాయ కులతో కలిసి శుక్రవారం ఆయన పాదయాత్రను చేపట్టారు. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, గౌస్, బాలయ్య, రవీందర్, దేవానందం, అంజిరెడ్డి, ఎల్లాగౌడ్, విజయ్‌రెడ్డి, బాలుయాదవ్, రమేశ్, దేవయ్య, హైమద్ పాల్గొన్నారు.

## డీలర్ల భర్తీకి మోక్షమెప్పుడో..?




**చట్టం, జగిత్యాల:** జిల్లాలో రేషన్ దుకాణాల వ్యవస్థ అస్తవ్యస్తంగా సాగుతోంది. కొన్ని సంవత్సరాలుగా రేషన్ డీలర్ల ఖాళీలు భర్తీ చేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికి తోడు కొత్త రేషన్ దుకాణాల డిమాండ్, ప్రతిపాదనలకు సైతం మోక్షం లభించడం లేదు. ఫలితంగా ప్రతీ నెల నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంలో తిప్పలు తప్పడం లేదు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పలు పర్యాయాలు సమస్యలను అధికారులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకవెళ్లినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. కొత్తగా రేషన్ షాపులను ప్రారంభించకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితిని నిరుపేదలు ఎదుర్కొంటున్నారు.

**ఫజిల్లాలో పరిస్థితి ఇలా...**

జిల్లా వ్యాప్తంగా ప్రతీ నెల 592 చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తోంది. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, మల్యాల ప్రాంతాల్లో గల పౌర సరఫరాల శాఖ గోదాములతో స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాముల నుంచి పలు రేషన్ దుకాణాలకు బియ్యం రవాణా జరుగుతోంది. జిల్లాలో 3,07,127 వివిధ కార్డుదారులుండగా వీటిలో 8,82,187 మంది కుటుంబ సభ్యులున్నారు. ఇందులో 2,92,460 ఆహార భద్రత కార్డులుండగా 8,44,755 మందికి సభ్యులుగా ఉన్నారు. అంత్యోదయ కార్డులు 14,532 ఉండగా ఇందులో 37,277 మంది కుటుంబ సభ్యులున్నారు. అన్నపూర్ణ కార్డులు 145 ఉండగా 155 మంది కుటుంబ సభ్యులున్నారు. ప్రతీ నెల 5,578 మెట్రిక్ టన్నుల బియ్యం వివిధ కార్డు దారులకు ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.

**ఫరేషన్‌కార్డుదారుల ఇక్కట్లు**

జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో 99 రేషన్ దుకాణాల డీలర్ల ఖాళీలున్నాయి. ఇందులో జగిత్యాల రూరల్ మండలంలో 2, వెల్గటూరులో 2, సారంగపూర్‌లో 3, రాయికల్‌లో 10, బీర్పూర్‌లో 8, బుగ్గారంలో 2, ధర్మపురిలో 5, గొల్లపల్లిలో 2, ఇబ్రహీంపట్నంలో 4, జగిత్యాల అర్బన్‌లో 9, కథలాపూర్‌లో 2 రేషన్ డీలర్ల ఖాళీలున్నాయి. అదేవిధంగా కొడిమ్యాల మండలంలో 7, కోరుట్లలో 6, మల్లాపూర్‌లో 6, మల్యాలలో 6, మేడిపల్లిలో 6, బీమారంలో 4, మెట్‌పల్లిలో 7, పెగడపల్లిలో 5, ఎండపల్లిలో 3 రేషన్ డీలర్ల ఖాళీలున్నాయి. జిల్లా వ్యాప్తంగా 592 రేషన్ దుకాణాలుండగా 84 దుకాణాల డీలర్‌షిప్‌లు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో 493 దుకాణాలకు రెగ్యులర్ డీలర్లున్నారు. ఖాళీలున్న ప్రాంతాల్లో సమీపంలోని రేషన్ డీలర్లను ఇన్‌చార్జీలుగా కొనసాగిస్తూ సరుకులు పంపిణీ చేయిస్తున్నారు.

## ఎల్ఆర్ఎస్ తెచ్చిన తంటా




**చట్టం, కోల్‌సిటీ:** సామాన్యులకు ఎల్ఆర్ఎస్ ఇప్పుడు కొత్త తంటాను తెచ్చిపెట్టింది. పైసాపైసా పోగు చేసుకుని ఇల్లు కట్టుకుందామని కొనుగోలు చేసిన ఇంటి స్థలాలు నిషేధిత జాబితాలో చూపిస్తుండడతో సామాన్యులు లబోదిబోమంటున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీల మధ్య సమన్వయ లోపం సామాన్యుడికి శాపంగా మారింది. ప్రభుత్వం నుంచి మార్కెట్ రేటుపై స్థలాలు కొనుగోలు చేసి కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలు, పట్టాదారుల నుంచి కొనుగోలు చేసిన భూములను సైతం గుడ్డిగా ప్రొహిబిటెడ్‌లో చేర్చారు. ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో ఒక ప్రముఖ వ్యాపారి ప్రధాన రహదారి పక్కన ఉన్న స్థలం ఎఫ్‌టీఎల్‌లో పడింది. ఎన్టీపీసీకి చెందిన పాత ఆయిల్‌మిల్ ప్రాంతంలో మరో వ్యక్తి ప్లాట్ కూడా ఎఫ్‌టీఎల్‌లోనే చూపుతుంది. ఎన్టీపీసీలోని ఏవీ ఫంక్షన్‌హాల్ పక్కన గోదావరిఖనికి చెందిన ఒక ప్రముఖుడి స్థలం ప్రొహిబిటెడ్‌లో పడింది. విచారణ చేస్తే అది ఒక ప్రముఖ చిట్‌ఫండ్ కంపెనీలో షూరిటీ ఉన్నట్టు చూపుతోంది. ఆ కంపెనీ పేరే తాను వినలేదని, ఈసీ చూపినా కూడా సరికాని పరిస్థితి. అలాగే ఎఫ్‌సీఐ గౌతమినగర్‌లోని సగం ప్రాంతం ప్రొహిబిటెడ్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వం 40 నుంచి 50ఏళ్ల క్రితం మార్కెట్ రేటుపై ఉద్యోగులకు, మాజీ సైనికుల హౌసింగ్ సొసైటీలకు ఇచ్చిన భూములు సైతం ప్రొహిబిటెడ్‌లో పెట్టారు. గోదావరిఖని మార్కండేయకాలనీలో చుట్టూ భవనాలు ఉండి మధ్యలో ఖాళీగా ఉన్న స్థలం కూడా ప్రొహిబిటెడ్‌లో పడింది. సింగరేణి ప్రాంతంలోని స్థలాలను ప్రభుత్వం క్రమబద్ధీకరించగా వాటిలో ఎక్కువ భాగం ప్రొహిబిటెడ్‌లోకి వెళ్లిపోయాయి. జిల్లాలో ఎల్ఆర్ఎస్ పథకం క్రితం 25,513 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 5,735కాగా, మిగిలినవి రామగుండం నగరపాలక సంస్థతోపాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్నాయి. ఈ నెల 25వేల దరఖాస్తుల్లో 4,521 దరఖాస్తులు ప్రొహిబిటెడ్ జాబితాలో ఉన్నాయి. అసైన్డ్, ప్రభుత్వం, ఇనాం, దేవాదయ, వక్ఫ్ భూములు, చెరువులు, కుంటలు, నాలాల ఎఫ్‌టీఎల్‌లు, బఫర్ జోన్ పరిధిలోని భూములు, హైటెన్షన్ వైర్ల సమీపంలోని భూములు ఇందులో ఎక్కువగా ఉన్నాయి. చెరువులు, కుంటలకు 200మీటర్ల దూరం వరకు ఉన్న భూములు సైతం ఎఫ్‌టీఎల్‌లో పెట్టారు. 16,910 దరఖాస్తులకు ఫీజు అప్రువల్ చేసి దరఖాస్తుదారులకు పంపారు. ప్రొహిబిటెడ్‌తో సంబంధం లేకుండా 3,568 దరఖాస్తులు మున్సిపల్, రెవెన్యూ, నీటి పారుదలశాఖ, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అప్రువల్ లేకుండా పెండింగ్‌లో ఉన్నాయి. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో 7,078 దరఖాస్తులు వస్తే కేవలం 3,920 దరఖాస్తులకు మాత్రమే ఫీజు అప్రువల్ ఇచ్చారు.

## సార్వత్రిక సమ్మెతో ఎన్డీఏ సర్కారుకు గుణపాఠం చెప్పాలి




**చట్టం, జ్యోతినగర్:** జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న తలపెట్టనున్న సార్వత్రిక సమ్మెతో ఎన్డీఏ సర్కారుకు గుణపాఠం చెప్పాలని జేఏసీ నాయకులు ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బాబర్ సలీంపాషా, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్, జిల్లా కార్యదర్శి ఇ నరేష్, ఏజీటీయూసీ జిల్లా కార్యదర్శి సునీల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యం రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీపీసీలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సమ్మెకు అన్ని జాతీయ సంఘాలు పిలుపునిచ్చాయని, సమ్మెను విజయవంతం చేసి కార్మిక సంఘాల తడాఖా చూపాలన్నారు. ఈ సారి సమ్మెను విజయవంతం చేయడంలో భాగంగా దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టామన్నారు. కేంద్రం దూకుడుగా కార్మిక రంగంపై తీసుకుంటున్న నష్టదాయకమైన నిర్ణయాలపై కార్మికుల్లో చైతన్యం తీసుకువస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా, యూనియన్ల జెండాలు, విధానాలు వేరైనప్పటికీ కార్మిక శ్రేయస్సు కోసం ఐకమత్యంగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం అధికార బలం ఉందని నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చిందన్నారు. లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులు తమ హక్కుల్ని కోల్పోతారని, సమ్మె చేసే హక్కే ఉండదని, 12 గంటల పని విధానం ఉంటుందన్నారు. కార్పొరేట్, ప్రైవేటు శక్తులకు ప్రయోజనం చేకూరేలా లేబర్ కోడ్‌లను రూపొందించారన్నారు. దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నదని, లాభాల్లో ఉన్న పీఎస్‌యూలను సైతం కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. కేంద్రం వైఖరిని తిప్పికొట్టేందుకే దేశవ్యాప్త సమ్మెకు దిగామన్నారు. కార్మికులకు నెలకు 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రైవేటీకరణను నిలిపియేయాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని తదితర 12 డిమాండ్లతో జాతీయ యూనియన్లు సమ్మెలోకి వెళ్తున్నాయని వారు తెలిపారు. కార్మికులు, అన్నివర్గాల ప్రజలు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బూమల్ల చందర్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు చిలుక శంకర్, సీఐటీయూ నాయకులు నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, ఏజీటీయూసీ నాయకుడు లక్ష్మణ్, టీయూసీఐ నాయకుడు రమేష్, గుర్తింపు సంఘం నాయకులు వేముల కృష్ణయ్య, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ నిర్వాసితులకు పరిహారం ఎన్నడో?




**చట్టం, యాదాద్రి :** బస్వాపూర్ (నృసింహసాగర్) రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. పరిహారం కోసం నిర్వాసితులు మూడున్నరేళ్లుగా నిరీక్షిస్తున్నారు. రిజర్వాయర్ కింద భూములు, ఇళ్లు కోల్పోతున్న తమకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని బాధితులు విన్నవిస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం 2019లో రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులు బీఎన్.తిమ్మాపూర్‌లో ని ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన స్ట్రక్చర్ వాల్యువేషన్ (ఇళ్ల కొలతలు) చేపట్టాను. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ప్లాట్లను పంపిణీ చేయడంతో పాటు నిర్మాణానికి డబ్బు చెల్లించినా, లేఅవుట్‌లో మౌలిక వసతులు కల్పించలేదు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపు సైతం నిలిచింది. రిజర్వాయర్ నిర్మాణ పనులు 85శా తం పూర్తయినా, నిర్వాసితుల కు పునరావాసం పూర్తి కాకపోవడంతో రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ప్రాజెక్టు పనులు సైతం రెండేళ్ల క్రితమే నిలిచిపోయాయి. ప్రభుత్వం తక్షణమే రూ. 162కోట్లు కేటాయించిన పక్షంలో నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించి, నీటిని నిల్వ చేయవచ్చు.

**రూ.50కోట్లు మంజూరు సరే, పంపిణీ ఏదీ?**

బస్వాపూర్ రిజర్వాయర్ కారణంగా భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితులకు పరిహారం చెల్లించేందు కు ప్రభు త్వం రూ.50కోట్లు మంజూరు చేసింది. 2024 నవంబరులో ఇరిగేషన్‌శాఖ ఈ నిధులు మంజూరు చే స్తూ ఉత్తర్వులు జారీచేసింది. అయితే మొదటిగా ఇళ్లను ఖాళీ చేయించేందుకు బీఎన్.తిమ్మాపూర్ వాసులకు స్ట్రక్చర్ వ్యాల్యూ కింద ఈ డబ్బును చెల్లించాలని జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు చేసింది. అయితే మరో రూ.50కోట్లు ప్రభుత్వం మం జూరు చేస్తే బీఎన్.తిమ్మాపూర్ వాసులకు పరిహారం పూర్తిగా చెల్లించినట్టు ఉం టుందని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రయత్నాలు చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర సాగునీటిశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రభుత్వం నుంచి నిధులేమీ మంజూరుకాకపోగా, నవంబరులో మంజూరు చేసిన పరిహారం డబ్బును సైతం పంపిణీ చేయలేదు. గ్రామస్థులు పలుమార్లు ఎమ్మెల్యే, కలెక్టర్‌తోపాటు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. అయితే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే పూర్తిస్థాయి పంపిణీ చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. దీనికి ఎన్నేళ్లు నిరీక్షించాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తరుగులేకుండా ధాన్యం కొనుగోలు



**చట్టం, సుల్తానాబాద్:** ధాన్యంలో ఎలాంటి తరుగులేకుండా కొనుగోలు చేస్తున్నామని, సన్నవడ్లు పండించే రైతాంగానికి క్వింటాలుకు ఐదు వందల చొ ప్పున బోనస్ ప్రకటించడంతో రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గ రైతులు అత్యధికంగా సాగు చేశారని, రాష్ట్రంలో అందరి కంటే ఎక్కువగా బోనస్ పొందారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావు పల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి, ఐతరాజుపల్లి, భూపతిపూర్, గర్రెపల్లి, బొంతకుంటపల్లి,నర్సయ్యపల్లి, నీరుకుళ్ల, గట్టేపల్లి, కదంబాపూర్, తొగర్రాయి తదితర గ్రామాల్లో సహకార సంఘం, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మె ల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా సన్నవడ్లు పండించిన రైతులకు 1,234 కోట్ల రూపాయలు అందివ్వగా ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధి కంగా 59 కోట్ల 15 లక్షల రూపాయలు బోనస్ ఇచ్చార న్నారు. కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ న్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మిను పాల ప్రకాశ్‌రావు, పన్నాల రాములు, సింగిల్ విండో చైర్మన్లు జూపల్లి సందీప్‌రావు, శ్రీగిరి శ్రీనివాస్, కోటవీ ణ రాజు, డీపీఎం నాగేశ్వర్‌రావు, ఏపీఎం గీత, నాయకులు పాల్గొన్నారు.

**ఓదెల:** ధాన్యంలో ఎలాంటి కోతలేకుండా కొనుగోలు చేస్తున్నామని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని కొలనూర్, ఓదెల, ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం, నాంసానిపల్లి గ్రామాల్లో ఐకేపీ, సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి బైరి రవిగౌడ్, మాజీ సర్పంచ్‌లు బొంగోని రాజయ్య, సామ శంకర్, విజయేందర్‌రెడ్డి, గుండేటి మధు, ఆకుల మహేందర్, గుండేటి ఐలయ్య, అసంశెట్టి కృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును ఇంకెంత విస్తరిస్తారు?



**చట్టం, వేములవాడ:** ఇప్పటికే రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయామని, ఇప్పుడు మళ్లీ విస్తరణ పేరిట కొలతలు వేయడం ఎంతవరకు సమంజసం అని వేములవాడ పట్టణంలోని రెండో బైపాస్ రోడ్డు ప్రాంతంలోని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. వేములవాడ మూలవాగు వంతెన నుంచి రెండో బైపాస్ రోడ్డులో కబరస్థాన్ వరకు రహదారి విస్తరణ కోసం నాలుగు శాఖల అధికారుల బృందం కొలతల సేకరణ చేపట్టింది. మూలవాగు వంతెన అమరవీరుల స్థూపం జంక్షన్ అభివృద్ధి, మొదటి, రెండో బైపాస్ రోడ్లలో అవసరం మేరకు రహదారి విస్తరించాలని ప్రతిపాదించిన అధికారులు రెండో బైపాస్ రహదారిలో వాహనాల రాకపోకలకు అనుగుణంగా సూపర్ మార్కెట్ వరకు రోడ్డు వెడల్పు చేసేందుకు కొలతల సేకరణ ప్రారంభించారు. దీంతో రెండో బైపాస్ రహదారి విస్తరణ సమయంలోనే భూములు కోల్పోయామని మరోసారి విస్తరణ పేరిట భూములు తీసుకుంటారని అధికారులపై స్థానికులు అధికారు లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ దుకాణాలను కొలతలు వేస్తే ఊరుకోబోమని, అడ్డుకొని తీరుతామని హెచ్చరిస్తూ దాదాపు రెండు గంటల పాటు వాగ్వాదానికి దిగారు. దీంతో స్థానిక ఆర్డీవో రాజేశ్వర్ అక్కడకు చేరుకొని వారితో మాట్లాడి నచ్చజెప్పేందుకు ప్రయత్నించా రు. ప్రస్తుతం అంచనాలు మాత్రమే రూపొందిస్తున్నామని సహకరిం చాలని కోరారు. తాజా అలైన్‌మెంట్‌లో భాగంగా 100 అడుగుల మేర కు కొలతలు వేస్తుండడంతో తమకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన తో అధికారులు తమకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# భూ భారతి రైతు సమస్యలకు పరిష్కారం చూపేనా...?

- **పాత చట్టం తెచ్చిన కొత్త సమస్యలు**
- **రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే భూ సమస్యలు**




**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా అధికారం చేపట్టిన కేసిఆర్ భూ సమస్యలు పరిష్కారం కోసం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌పై ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ధరణి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దుచేస్తామని, కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకొచ్చి రైతుల ప్రతి భూ సమస్యకు పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడాదిన్నర కాలంపాటు ఎంతో కసరత్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ సర్కార్ కొత్త చట్టం తీసుకొచ్చి భూభారతి పేరుతో పోర్టల్ ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా నారాయణపేట జిల్లా మద్దూరు, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాల్లో ప్రయోగాత్మకంగా పోర్టల్‌ను ప్రభుత్వం అమలు చేయనుంది. భూరికార్డుల్లో ఎలాంటి మార్పులు చేయకుండా ప్రస్తుతమున్న సమస్యలను పరిష్కరించడంపైనే దృష్టి కేంద్రీకరిస్తూ భూభారతి రూల్స్‌ను ప్రభుత్వం తాజాగా రిలీజ్ చేసింది. భూభారతి అమల్లో భాగంగా ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో అప్పీళ్లు ఏర్పాటు చేశారు. దీంతో ఒక స్థాయిలో కాకపోయినా రెండో స్థాయిలో సమస్యకు పరిష్కారం లభించనుంది. ఇక అప్పీళ్లు మాత్రమే కాకుండా ల్యాండ్ ట్రిబ్యునళ్ల ఏర్పాటును మార్గదర్శకాల్లో వెల్లడించారు. వీటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు.

**నిషేదిత జాబితాపై అనుమానాలు ఎన్నో :**

గత పాలకులు చేసిన తప్పిదాలనే ప్రస్తుత పాలకులు చేస్తున్నారన ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం గతంలో ఎంతో మందికి అసైన్ చేసి పట్టాపాస్‌బుక్‌లు జారీ చేశారు. అటువంటి భూములను నిషేదిత జాబితాలో చేర్చడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధరణి పోర్టల్ తీసుకరావడానికి ముందు మ్యానువల్ పహాణిలు అమలులో ఉండేవి. మ్యానువల్ పహాణీలను డిజిటల్ చేసే సమయంలో కంప్యూటర్ ఆపరేటర్లు కొందరు అసలు పట్టేదార్‌కు బదులు తమకు అనుకూలంగా ఉన్న వారి పేర్లను రికార్డులో చేర్చారు. అంతే కాకుండా కొందరు పట్టేదార్‌ల పేర్లు నమోదు చేయడంలో తప్పులు దొర్లాయి దీంతో అనేక కొత్త సమస్యలు తలెత్తాయి. ఇప్పటి వరకు తప్పుడు రికార్డులు సృష్టించిన అధికారులపై చర్యలు తీసుకోలేదు. అసలైన పట్టేదార్‌ల సమస్యలు పరిష్కరించలేదు. ప్రభుత్వ భూములను అసైన్ చేసిన తర్వాత వాటిని నిషేదిత జాబితాలో ఎలా చూపుతారని ప్రశ్నిస్తున్నారు.

**పట్టా భూములు నిషేదితమేనా..**

పట్టా భూములను అధికారులు నిషేదిత జాబితాలో చూపకుండా నిషేదిత ప్రాపర్టీ అని పేర్కొంటూ కలెక్టర్ లాగిన్‌లో ఉంచారు. వాటి పరిష్కారానికి ఆన్‌లైన్ టిఎం 15మాడ్యూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టాభూములపై ప్రభుత్వ అజమాయిషీ ఉండదు. వాటిని సంరక్షించే బాధ్యత మాత్రమే ఉంటుంది. ఈ మాడ్యూల్‌లో దరఖాస్తు చేసినా వాటికి పరిష్కారం చూపకుండా అలానే ఉంచేశారు. నిషేదిత ప్రాపర్టీ అని పేర్కొంటూ కలెక్టర్ లాగిన్‌లో ఏ ఆధారాలతో ఉంచారో తహసిల్దార్ కార్యాలయంలో జవాబు ఉండదు పట్టేదార్‌కి పట్టా పాస్‌బుక్ రాదు. లేని సమస్యను సృష్టించింది రెవెన్యూ అధికారులే... సమస్యకు సంబంధించిన రికార్డులు ఇవ్వమంటే లేవనేది రెవెన్యూ అధికారులే...సమస్యకు పరిష్కారం చూపకుండా దాటవేసేది రెవెన్యూ అధికారులే...ఇక పట్టేదార్‌కి న్యాయం జరిగేదెప్పుడు...తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకునేదెప్పుడో అధికారులే చెప్పాలి.

**ప్రధాన సమస్య భూమి యొక్క హద్దులు...**

అనేక భూములకు రికార్డుల్లో ఒక రకంగా ఉంటే మోకా పైన ఒక రకంగా ఉంటుంది. మ్యాప్‌లకు, రెవెన్యూ రికార్డులకు, మోకాపై పొంతన లేకుండా సమస్య జటిలంగా తయారైంది. ఒక వేల ప్రభుత్వం దీన్ని ముట్టుకుంటే తేనె టీగలను తట్టి లేపినట్టే అని గతంలో రెవెన్యూ నిపుణులు పేర్కొన్నారు. ఒక ఎకరం అర ఎకరం అలా ఉంటే పర్వాలేదు. కొన్ని గ్రామాల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంది. అంతే కాకుండా గ్రామాల్లో సరిహద్దు భూముల్లో కూడా సరిహద్దు వివాదాలు ఉన్నాయి. పట్టేదార్లు రెవెన్యూ కార్యాలయం, ల్యాండ్ అండ్ రికార్డు జిల్లా అధికారికి ఫిర్యాదు చేసినా వాటికి సరిహద్దులు చూపి పరిష్కరించలేక పోతున్నారు. సర్వే కోసం చలాన్‌లు కట్టి కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఇన్ని సమస్యలు ఉంచుకొని ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కరిస్తామని ఏ ధీమాతో అంటుందో ప్రభుత్వానికే తెలియాలి. ఎందుకంటే ఇక్కడ మారింది. ప్రభుత్వం, చట్టం అధికారులు మారలేదు... అధికారుల తీరులో మార్పు రాలేదు. సమస్యలు పరిష్కారం చేపలేదు. ఇక మార్పు ఎలా వస్తుందో వేచి చూడాల్సిందే..!

## తవ్వారు... వదిలేశారు.. తీవ్ర అవస్థలు పడుతున్న వాహనదారులు



**చట్టం, ఆర్కే పురం:** అధికారుల మధ్య సమన్వయ లోపం స్థానికుల పాలిట శాపంగా మారింది. రాకపోకలకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కాలనీలోని నూతన రోడ్లను వేస్తామని చెప్పి ఉన్న రోడ్లను తవ్వి తరువాత పట్టించుకోకపోవడంతో రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. సరూర్‌నగర్ బస్టాప్ పక్క కాలనీలో గత మూడు నెలల క్రితం అభివృద్ధి పేరుతో కాలనీలోని రోడ్డును తవ్వి వదిలేశారు. అయితే ప్రస్తుతం ఈ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. జరుగుతున్న పనులు కూడా నత్త నడకన సాగుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు రాకపోకలకు అనేక అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు తవ్వి వదిలిన రోడ్డుపై ప్రయాణిస్తూ అదుపుతప్పి కిందపడి గాయాల పాలవుతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ రోడ్డు పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇలా ఎంతకాలమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. త్వరితగతిన రోడ్డు వేస్తే రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రయాణం సాఫీగా చేసేందుకు వీలుంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. లేకుంటే నిత్యం ప్రమాదాల బారిన పడి గాయాల పాలవడం తప్పదని తెలుపుతున్నారు. అంతేకాకుండా వర్షం పడ్డప్పుడు కాలనీ రోడ్లు మొత్తం చిత్తడి చిత్తడిగా మారుతున్నాయన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను ఫోన్లో సంప్రదిస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం స్థానికులు పేర్కొంటున్నారు. స్థానిక కార్పోరేటర్‌ను సంప్రదిస్తే కాంట్రాక్టర్ వల్ల పనులు లేట్ అవుతున్నాయని త్వరలోనే రోడ్డు పనులు చేయిస్తామని చెప్పి నెల రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రోడ్డు పనుల నిమిత్తం తవ్విన రోడ్డుతో పాటు డ్రైనేజీలపై మూతలను తొలగించడంతో రాత్రి సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమల బెడద తీవ్రంగా మారిందని తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డు పనులు చేపట్టి ప్రజలను ప్రమాదాల బారి నుండి కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కార్పొరేషన్లు కకావికలం



**చట్టం, హైదరాబాద్:** అత్యంత వెనకబడిన వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, స్వయం ఉపాధికి రుణాలను అందిస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక భిన్నంగా వ్యవహరిస్తున్నది. కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు సంగతి అటుంచితే ఉన్నవాటిని నిర్వీర్యం చేసే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నది. ప్రభుత్వం ప్రస్తుతం మొదలుపెట్టిన రాజీవ్ యువ వికాసం స్కీమ్‌తో కార్పొరేషన్ల ఉనికే ప్రశ్నార్థకంగా మారనున్నది. కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీపై 10 లక్షల వరకు రుణ సదుపాయం ఉండగా, ఆ పరిమితిని రూ.4 లక్షలకే పరిమితం చేసి ద్రోహం తలపెట్టింది.

**ఎన్నికల సందర్భంగా హామీల గారడీ**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు, చేవెళ్ల డిక్లరేషన్ పేరిట ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ పలు హామీలిచ్చింది. ఎస్సీ వర్గాల్లో మాల, మాదిగలతోపాటు మిగిలిన 57 షెడ్యూల్డ్ కులాలకు వేర్వేరుగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఏటా రూ.750 కోట్లు కేటాయిస్తామని ప్రకటించింది. ఎస్టీలకు సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్, ఎరుకల కార్పొరేషన్, తుకారాం ఆదివాసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏటా రూ.500 కోట్లు కేటాయిస్తామని హామీనిచ్చింది. అన్ని బీసీ కులాల సమగ్రాభివృద్ధికి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి యువతకు రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేకుండా, వడ్డీలేని రుణాలందిస్తామని వాగ్దానం చేసింది.

**పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హడావుడి**

ఇక పార్లమెంట్ ఎన్నికల ముందు హడావుడిగా పలు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ముదిరాజ్, యాదవ, కుర్మ, మున్నూరు కాపు, పద్మశాలి, పెరుక (పురగిరి క్షత్రియ), లింగాయత్, మేర, గంగపుత్ర, ఆర్యవైశ్య, రెడ్డి, ఆదివాసీ, సంత్ సేవాలాల్ లంబాడా, ఏకలవ్య కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ కార్పొరేషన్‌గా వేరు చేయాలని ఆదేశాలిచ్చి చేతులు దులుపుకొన్నది. ఇక 57 షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఏర్పాటుపై ఇప్పటికీ ఊసెత్తడం లేదు. అంతేగాక బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన రజక, నాయీబ్రాహ్మణ, వడ్డెర, సగర (ఉప్పర), వాల్మీకి బోయ, కృష్ణ బలిజ, భట్రాజ్, కుమ్మరి ఫెడరేషన్లను సైతం కార్పొరేషన్లుగా మార్చాలని నిర్ణయించి ఇప్పటికీ ఉత్తర్వులివ్వలేదు. పేరుకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసినా చైర్మన్లను ఇంకా నియమించలేదు.

**సబ్సిడీ రుణ పరిమితిలోనూ కుదింపు**

రాజీవ్ యువ వికాసం పథకం పేరిట ఆయా సామాజికవర్గాలకు కాంగ్రెస్ సర్కారు మరో నమ్మకద్రోహాన్ని తలపెట్టింది. ఎస్టీలకు సంబంధించి ట్రైకార్ సంస్థ దశాబ్దాలుగా రుణాలందిస్తూ వస్తున్నది. సంస్థ అందించే సబ్సిడీ రుణం యూనిట్ కాస్ట్ రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు ఉండేది. ఎస్సీ కార్పొరేషన్ కూడా గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు అందించేది. బీసీ కార్పొరేషన్ గరిష్ఠంగా 5 లక్షలు, అంతకు మించి కూడా సబ్సిడీ రుణం అందించే వెసులుబాటు ఉండేది. ఈ రుణాలు యువతకు, ఆయా సామాజికవర్గాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చేయూతనిచ్చేవి. కాంగ్రెస్ సర్కారు రాజీవ్ యువ వికాసం పేరిట సబ్సిడీ రుణాన్ని పూర్తిగా కుదించింది.

## 21 నుంచి రైతు మహోత్సవం



**చట్టం, హైదరాబాద్:** రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నట్టు వ్యవసాయశాఖ సంచాలకుడు డాక్టర్ బీ గోపీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని స్థానిక జీజీ కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగే మహోత్సవాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల రైతులు, వారు పండించిన ఉత్పత్తులతోపాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ప్రదర్శనలో ఉంచనున్నట్టు వెల్లడించారు. సుమారు 150 స్టాల్స్ ఏర్పాటుచేయనున్నట్టు వెల్లడించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రగతిశీల అవార్డు గ్రహీతలతో నూతన సాంకేతికత పద్ధతులపై మూడ్రోజులు వర్క్‌షాప్ ఉంటుందని తెలిపారు.

## వాన బీభత్సం నగరం.. నరకం



**చట్టం, సిటీబ్యూరో:** ఆకస్మిక గాలివాన మహానగరాన్ని అతలాకుతలం చేసింది. భారీ వర్షం, ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల దాకా ఎండ, వేడితో నగర ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకునేలోపే.. గాలి వాన బీభత్సం సృష్టించింది. తీవ్రమైన ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల ధాటికి ఎక్కడికక్కడ చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షం, కరెంటు అంతరాయం వల్ల నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లపై కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోవడంతో తీవ్ర అవస్థలు పడ్డారు. పలు చోట్ల ఈదురు గాలులతో పాటు వడగండ్ల వర్షం కురిసింది.

**నేలకొరిగిన 48 చెట్లు..**

ఈదురుగాలులతో పలు ప్రాంతాల్లో 48 చెట్లు నేలకొరిగాయి. వీటిని తొలగించేదిశగా అటు బల్దియా, హైడ్రా పనులు చేపట్టింది. చెట్లు కూలి విద్యుత్ స్తంభాలపై, ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ తీగలపై పడడంతో చాలాచోట్ల గంటలకొద్దీ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఒకవైపు వర్షం, మరోవైపు కరెంట్ లేకపోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే చిన్నచిన్న కారణాలతో సైతం సరఫరా నిలిపివేయడంతో నగరవాసులు విద్యుత్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం సాధారణ వర్షం పడినచోట సుమారు మూడునాలుగు గంటలు కరెంట్ నిలిపివేయడంతో ఎస్పీడీసీఎల్‌కు చాలా ఫిర్యాదులు వచ్చాయి. వర్షం కారణంగా కరెంట్ కోతలతో పలుప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్‌ను పురుద్ధరించడానికి సిబ్బంది ప్రయత్నాలు చేశారు. ఇంకా కొన్నిచోట్ల భారీ వృక్షాలు కూలిపోవడంతో విద్యుత్ పునరుద్ధరణకు కొంత సమయం పట్టే అవకాశమున్నట్లు అధికారులు చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అత్యధికంగా బండ్లగూడలో 8.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బహదూర్‌పుర 7.8 సెంటీమీటర్లు, చార్మినార్ 7.6, నాంపల్లి 7, బండ్లగూడ మేకల మండి కమ్యూనిటీ హాల్ 7, చార్మినార్ మలక్‌పేట సర్కిల్ 6.6, చాంద్రయాణగుట్ట 6.1 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.

## మద్యం మత్తులో యువకుల వీరంగం.. మహిళలను బండబూతులు తిడుతూ.. సెక్యూరిటీగార్డుపై దాడి



**చట్టం, దుండిగల్:** హైదరాబాద్‌లోని బహదూర్‌పల్లిలో మందుబాబులు రెచ్చిపోయారు. మద్యం మత్తులో ఓ గేటెడ్ కమ్యూనిటీలోకి అక్రమంగా ప్రవేశించిన యువకులు.. అడ్డుకున్న సెక్యూరిటీ గార్డుపై దాడికి దిగబడ్డారు. వారిని అడ్డుకోబోయిన మహిళలను బండబూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం కాలనీకి చెందిన మన్నె గణేశ్ అలియాస్ లల్లు (24), వారాల అజయ్ (24), నితిన్ (24), తిరుమలేశ్ (27) తోపాటు మరో యువకుడు కారు(ఏపీ28 బీయూ 6886)లో శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో కొంపల్లి వైపు నుంచి బహదూర్‌పల్లి మీదుగా సూరారం వెళ్తున్నారు. ఈ క్రమంలో బహదూర్‌పల్లిలోని అయోధ్య విల్లాల వద్దకు రాగానే షార్ట్‌కట్‌లో వెళ్లొచ్చని గేటెడ్ కమ్యూనిటీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్‌గా విధులు నిర్వహిస్తున్న నేపాల్‌కు చెందిన దిలీప్ వారిని అడ్డుకున్నాడు. దీంతో తీవ్ర ఆగ్రహం, అసహనానికి గురైన యువకులు పక్కనే ఉన్న మరో కారును తమ కారుతో ఢీకొట్టారు. అనంతరం కారులో నుంచి కిందకు దిగి.. మమ్మల్నే అడ్డుకుంటావా అని సెక్యూరిటీ గార్డును చితకబాదారు. సెక్యూరిటీ గార్డుపై దాడి చేయడం గమనించిన స్థానిక మహిళలు అడ్డుకోబోయారు. కానీ రెచ్చిపోయిన యువకులు సదరు మహిళలను కూడా బండబూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడ్డారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. వారు వెళ్లిపోయిన తర్వాత సెక్యూరిటీ గార్డును చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితుడు దిలీప్ భార్య పూల్ భాయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనాస్థలిలోని సీసీ టీవీ కెమెరాలను పరిశీలించి నిందితులను గుర్తించారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కాగా, యువకులు మద్యం మత్తులో ఉన్నారా? గంజాయి సేవించారా? అనేది టెస్టులు చేసిన అనంతరం వెల్లడిస్తామని దుండిగల్ సీఐ సతీశ్ తెలిపారు.

## తొమ్మిదేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన బాలుడు.. బేగంపేటలో దారుణం



**చట్టం, బేగంపేట:** ఇంటి బయట ఆడుకుంటున్న బాలికతో ఓ మైనర్ బాలుడు అఘాయిత్యానికి ఒడిగట్టాడు. బాలికను ఇంట్లోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. హైదరాబాద్ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నానగర్ ప్రాంతానికి చెందిన తొమ్మిదేళ్ల బాలిక గురువారం సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటుంది. అదే ప్రాంతంలో నివసించే బిహార్‌కు చెందిన బాలుడు (16) ఆమెకు చాక్లెట్ ఇస్తానని ఆశచూపి ఇంట్లోకి తీసుకెళ్లాడు. అనంతరం బాలిక చేతులు కట్టేసి అసభ్యంగా వ్యవహరించాడు. ఊహించని చర్యతో భయపడిపోయిన బాలిక కేకలు వేస్తూ ఇంట్లో నుంచి పారిపోయింది. తల్లిదండ్రులకు వెళ్లి జరిగిన విషయం చెప్పింది. ఈ ఘటనపై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలుడిని జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరుస్తామని బేగంపేట ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు తెలిపారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
శనివారం
19.04.2025


# కుట్రలతో అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన కాంగ్రెస్

- మేధావుల సదస్సులో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి
- ప్రపంచ జ్ఞానశిఖరం అంబేద్కర్
- బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మా శారదా హాస్పిటల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పార్టీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మేధావుల సదస్సుకు మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు పోవాలంటే ప్రతీ భారత పౌరుడు విద్యాకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని, ప్రభుత్వాలు అందుకు కృషి చేస్తూ ఆచరణలో పెట్టాలన్నారు. వారు అనుభవించిన వివక్ష అవమానాలను బావి తరాలు అనుభవిచరదని అంబేద్కర్ ఆరాటపడ్డారన్నారు. అంబేద్కర్ అనుభవించిన వివక్షత భారత చరిత్రపై మాయని మచ్చగా మిగిలిపోయిందన్నారు. అంబేద్కర్ కు అడుగడుగునా అవమానపరిచిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. గాంధీ కుటుంబం అంబేద్కర్ ను వారు రచించిన రాజ్యాంగాన్ని పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం మాత్రమే ఆ మహనీయున్ని అడ్డుపెట్టుకుంటున్నారు. మర్రి చెన్నారెడ్డి అంబేద్కర్ అందించిన స్పూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమం చేశారన్నారు. నరేంద్ర మోడీ అంబేద్కర్ బాటలో నడుస్తున్నారని అందుకు నిదర్శనమే కేంద్ర పార్టీ నిర్ణయాలన్నారు. వారికిని ప్రతీ భారతీయుడు గౌరవస్తూ వారి చరిత్రను తెలుసుకొని వారి ఆశయాలకు కృషి చేయడమే అంబేద్కర్ కు నిజమైన నివాళులు అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇచ్చిన పిలుపును జిల్లాలో విజయవంతంగా అమలు చేయడం జరిగిందని ప్రతీ గ్రామాన అంబేద్కర్ విగ్రహాలను కడగడం, పరిసరాలను శుభ్రపరచడం, బైక్ ర్యాలీలు, రాజ్యాంగ పీఠికను అభ్యశించడం, జయంతి నాడు ప్రతీ గ్రామంలో బిజెపి పార్టీ కార్యకర్తలు జయంతి వేడుకల్లో పాల్గొన్నారన్నారు. అందుకు సహకరించిన బిజెపి పార్టీ మండల అధ్యక్షులకు, శక్తి కేంద్రం ఇంచార్జిలకు, బూత్ అధ్యక్షులకు, మేధావుల సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్, ధార్మిక సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, శివరాజ్, విజయలక్ష్మి, యాలాల్ బిజెపి మండల అధ్యక్షులు ఆకుల శివ, అడ్వకేట్ యాదగిరి, జై భీమ్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా అధ్యక్షులు శివకుమార్, అంజిలయ్య, పిడీఎస్యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కోట్ మర్పల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అంజయ్య, బోపునారం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పలు వివాహ వేడుకల్లో మోహన్ రావు పటేల్ హాజరు



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని శుక్రవారం పంచమి మంచి ముహూర్తం ఉండడంతో ఆయా మండలాల్లో జరిగిన వివాహ వేడుకల్లో సీనియర్ బిజెపి నేత ప్రముఖ వ్యాపారవేత్త ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్రావు పటేల్ హాజరైనారు. అనంతరం నూతన వధూవరులను తమ దివ్యమైన ఆశీస్సులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నూతన దాంపత్య జీవితంలో సుఖశాంతులతో ఉంటూ సంసారంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా నిండు నూరేళ్లు సౌభాగ్యంగా ఉండాలని కోరుతూ అక్షంతలు వేసి ఆశీస్సులను అందించారు. వీరి వెంట ముధోల్ మాజీ జెడ్పిటిసి సుభాష్ పటేల్, ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, గ్రామస్తులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం : డి ఈ విజయ సారధి

**చట్టం న్యూస్ లింగంపేట్ :** గ్రామీణ ప్రాంత వాసులకు గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకే ట్రాన్స్ఫారంలో ఏర్పాటు చేస్తున్నామని డి ఈ విజయ సారది అన్నారు. శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ సమీపంలోని కాలనీలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. టెంకాయ కొట్టి ఆయన ప్రారంభించారు. బీసీ కాలనీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో తరచుగా విద్యుత్తు సమస్య విద్యుత్తులో అంతరాయం ఏర్పడడం వల్ల లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని వాటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా కొత్త ట్రాన్స్ఫార్మర్స్ బిగించడం ఆయన పేర్కొన్నారు బస్టాండ్ ఏరియాలో మాజీ జడ్పీటీసీ కమ్మరి వెంకటేశం ఇంటి ఏరియాల్లో వోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉందని కాలనీవాసులు విద్యుత్ అధికారి ఏ ఈ దృష్టికి తీసుకొచ్చారు. ఏఈ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అదించారు. వెంటనే ఉన్నతాధికారులు ఏఈ స్పందించి 63kv ట్రాన్స్ఫార్మర్ ను బిగించడం జరిగిందన్నారు. కొత్త ట్రాన్స్ఫారం బిగించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేసినందుకు గాను డి విజయ సారథి ఏడి మల్లేశం లకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ఈ విజయ సారథి, ఏడి ఈ మల్లేష్, ఏ ఈ సాయినాథ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, జిల్లా దిశ కమిటీ సభ్యులు రాజు దేశ్ ముక్, రవి గౌడ్, లైన్మెన్ వాహిద్, అదిరెడ్డి, నరేష్, రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ప్లేట్లెట్స్ దానం




**చట్టం, భైంసా:** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని అంకిత కు గ్రామం వడ్గావ్ (23) GDR హాస్పిటల్ లో శుక్రవారం పేషంట్ కు ప్లేట్లెట్స్ తక్కువా అవడం వలన డాక్టర్ సుమాల చెప్పగానే బ్లడ్ డోనర్స్ గ్రూపులో పోస్ట్ చేసిన వెంటనే సమాజ సేవ కోసం ఎప్పుడు ముందు ఉండే వ్యక్తి రాజేందర్ అన్న మెసేజ్ చూసి ఫోన్ చేసిన వెంటనే స్పందించి జీవన్దాన్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఏ పాజిటివ్ ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత రాజేందర్ అన్న కు ప్రత్యేక ధన్యవాదములు. ఇపట్టి వరకు 7 సార్లు తమ అమూల్యమైన రక్తదానాన్ని ఇవ్వడం జరిగింది. ఇలాగానే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము, ఈ కార్యక్రమంలో సురేష్, అనిల్, ప్రసాద్, స్వప్నల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రక్తదానం యొక్క ప్రాధాన్యత**

ఈ సంఘటన ద్వారా వద్నప్ రాజేందర్ చూపించిన ఆదర్శం సమాజంలో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంది. ఆపదలో మేమున్నాం అంటున్న బ్లడ్ డొనర్స్ గ్రూప్ అండ్ టీమ్ సభ్యులు అంటున్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన మామిడి తోట రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం /పరకాల :** ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షం,వడగాలులు వలన దెబ్బతిని నష్టపోయిన మామిడి తోట రైతులను శుక్రవారం అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. పంట నష్టాన్ని గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించి సహకరిస్తానన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**చట్టం / పరకాల :** బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. శుక్రవారం నడికుడ మండలం చౌటుపర్తి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గోగుల రాజిరెడ్డి తల్లి లచ్చమ్మ ఇటీవలే మృతిచెందగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా లచ్చమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ




**చట్టం / పరకాల :** ఈ నెల బిఆర్ఎస్ పార్టీ 25వ సంవత్సరాల రజతోత్సవ సభ వాల్ పోస్టర్ పరకాల 13వ వార్డ్ మాజీ కౌన్సిలర్ రజినీ నవీన్ వార్డు నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించి వార్డులో అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రణదేవ్, యూత్ కార్యనిర్వహక కార్యదర్శి దుప్పటి మనోజ్ ,వార్డు యూత్ నాయకులు అంజి,సన్నీ,అఖిల్,సందీప్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నా.. పెళ్లి చేసుకోనే ఆలోచన ఉంటే మానుకో..



**చట్టం, బంజారాహిల్స్:** తాను ఇష్టపడుతున్న యువతిని పెళ్లి చేసుకునే ఆలోచన ఉంటే మానుకోవాలంటూ హెచ్చరించడం ఇరువర్గాల మధ్యన గొడవకు దారితీసింది. ఫిలింనగర్ పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మణికొండ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇస్లామ్ అనే యువకుడికి ఇటీవల ఓ యువతితో పెళ్లి కుదిరింది. కాగా నౌషాద్ అనే వ్యక్తి పలుమార్లు ఇస్లామ్‌కు, అతడి సోదరుడు నిజాం అలీకి ఫోన్లు చేస్తూ తాను ఇష్టపడుతున్న యువతిని పెళ్లి చేసుకోవద్దని, పెళ్లిని రద్దు చేసుకోవాలంటూ హెచ్చరిస్తున్నాడు. తనవద్దకు వస్తే మరిన్ని విషయాలు చెబుతానంటూ అల్కాపూర్‌కు రావాలని సూచించాడు. దీంతో శుక్రవారం సాయంత్రం ఇస్లామ్ అక్కడకు వెళ్లగా నౌషాద్‌తో తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోకపోతే నీ సంగతి చూస్తా అంటూ నౌషాద్ బెదిరించారు. కాగా సాయంత్రం ఇదే విషయం గురించి ఓయూ కాలనీలోని సెలూన్‌లో పనిచేస్తున్న సోదరుడు నిజాం అలీకి చెప్పాడు. దీంతో నిజాం అలీ, నాజిమ్‌లు సెలూన్ ముందు నిలబడి మాట్లాడుతుండగా అక్కడకు వచ్చిన నౌషాద్, షాదాబ్, అఫ్జల్‌తో పాటు మరికొంతమంది వారిద్దరిపై కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు బాధితుడు నిజాం అలీ ఇచ్చిన ఫిర్యాదుతో ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ఎప్‌సెట్ హాల్‌టికెట్లపై క్యూఆర్‌కోడ్



**చట్టం, హైదరాబాద్:** ఎప్‌సెట్ హాల్‌టికెట్లపై క్యూఆర్‌కోడ్‌ను ముద్రించారు. ఇలా క్యూఆర్ కోడ్‌ను ముద్రించడం ఇదే తొలిసారి. పైగా గూగుల్ మ్యాప్‌తోపాటు ఫోన్‌పే, గూగుల్‌పే వంటి యాప్‌లో స్కాన్ చేసినా సెంటర్ లోకేషన్ ఇట్టే చూపిస్తుంది. మీరున్న ప్రాంతం నుంచి సెంటర్ ఎంత దూరమో.. ఆయా సెంటర్లకు ఎన్ని రూట్లున్నాయో.. ట్రాఫిక్ ఎలా ఉందో.. ఎంత సమయం పడుతుందో ఇట్టే చెప్పేస్తుంది. ఇలాంటి విశేషాలతో జేఎన్టీయూ అధికారులు క్యూఆర్ కోడ్‌ను ముద్రించారు. అగ్రికల్చర్, ఫార్మసీ హాల్‌టికెట్లను శనివారం విడుదల చేస్తామని, 22న ఇంజినీరింగ్ విభాగం హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు పరీక్షకు ఒక రోజు ముందు కాకుండా, హాల్‌టికెట్లను మొదటి రోజే డౌన్‌లోడ్ చేసుకుని వివరాలన్నింటిని సరిచూసుకోవాలని జేఎన్టీయూ అధికారులు సూచించారు. ఏమైనా తప్పులుంటే 24వ తేదీలోపు మాత్రమే సవరించుకోవచ్చని, ఆ తర్వాత ఎలాంటి అవకాశం ఉండబోదని పేర్కొన్నారు. చివరి నిమిషంలో తమ దృష్టికి తీసుకొస్తే సెంటర్లను కేటాయించడం సాధ్యం కాదని తెలిపారు. పరీక్ష రాసే అవకాశం కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఒకరికి బదులుగా మరొకరు పరీక్ష రాయడాన్ని నియంత్రించేందుకు బయోమెట్రిక్‌తోపాటు ముఖ ఆధారిత గుర్తింపు హాజరు విధానాన్ని (ఫేషియల్ రికగ్నిషన్) అమలుచేస్తున్నారు. ఈ నెల 29 నుంచి ఎప్‌సెట్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీకి మూడు సెషన్లు, మే 2, 3,4 తేదీల్లో ఇంజినీరింగ్ విభాగానికి ఆరు సెషన్లల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.

# 50 కోట్ల 82 లక్షల నిధులు మంజూరు చేసిన సిఎం

- నిధులు మంజూరు చేసిన సిఎంకు, మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణానికి 32.57 కోట్లు, 14.25 కోట్లు, 4 కోట్ల నిధులు మినీ ట్యాంక్ బండ్ కు మొత్తం కలిపి 50 కోట్ల 82 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆర్మూర్ పట్టణానికి టియుఎఫ్ఐడిసి నిధుల కింద ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అయిన జూపల్లి కృష్ణారావుని సంప్రదించి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రద్దయినటువంటి టియుఎఫ్ఐడిసి నిధులను రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రివర్యులు ప్రస్తుత బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డిలను సంప్రదించి ఈ నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మళ్లీ తిరిగి నిధులను రాష్ట్ర ప్రభుత్వము నుండి ఆర్మూర్ పట్టణానికి నిధులు మంజూరు చేయించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణానికి సంబంధించిన నిధుల సమీకరణ కోసం గత సంవత్సరం నవంబర్ మాసంలో జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి దానికి సంబంధించిన నిధుల కోసం జిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు కృష్ణారావుకి, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి లేఖ రాయడం జరిగిందన్నారు. దానికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మంత్రివర్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి నిధులకు సంబంధించిన సమీకరణ కోసం సంబంధిత అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. ఇంతటి నిధులు ఆర్మూర్ పట్టణానికి సమీకరించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి మాజీ మంత్రివర్యులు ప్రస్తుత బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి.

# గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం..



- వడ్ల కొనుగోలులో పకడ్బంది చర్యలు..
- రైతులను మోసం చేసిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ మాత్రమే..
- ప్రజా ప్రభుత్వంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాం..
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**చట్టం రామగుండం :** పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, పాలకుర్తి, గుంటూరు పల్లి, ఎల్కలపల్లి, కొత్తపల్లి, రామారావుపల్లి, తక్కలపల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయారం, కుక్కలగూడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పిస్తూ, దళారులు లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభించడంతో పాటు సకాలంలో చెల్లింపులు చేయబడతాయని ఎమ్మెల్యే వివరించారు. రైతులు ఎటువంటి మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని విక్రయించవచ్చని సూచించారు. ప్రతి రైతుకు పూర్తి సమాచారం అందించేందుకు స్థానిక అధికారులు, గ్రామ వాలంటీర్లు సమన్వయంగా పనిచేస్తున్నారని తెలిపారు. నేను ఎమ్మెల్యే అయినా తరువాత మూడు సీజన్లు గింజ కటింగ్ లేకుండా రైతులు వారి ధాన్యం కొనడం జరిగింది ఈ నాలుగో పసలకు కూడా గింజ కటింగ్ ఉండదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు రైతులు వారి ధాన్యము నుంచి క్వింటాలను 10నుంచి 15 కిలోల వరకు కొత్తబెట్టి రైతన్నను ఇబ్బందికి గురిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుత్వ అధికారులు, రైతు సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 4 కోట్ల తెలంగాణ ప్రజల కళా సహకారం చేసిన గులాబీ జెండా

- 25 వసంతాల గులాబీ జాతర విజయవంతం చేయండి
- పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



**చట్టం రామగుండం :** 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అని 25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా లక్ష్మీనగర్ పట్టణ కమిటి సమావేశాన్ని స్థానిక మార్కండేయ కాలని లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజ లను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు. కేసీ ఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకి రామగుండం నియోజకవర్గంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలిరావాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ లక్ష్మి నగర్ అధ్యక్షుడు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, చల్లా రవీందర్ రెడ్డి, ఆడప శ్రీనివాస్, రామోజీ మహేష్, నారాయణదాసు మారుతి, రాచకొండ శ్రీనివాస్, గాలి లింగన్న, కాగితం శ్రీనివాస్, గుర్రం పద్మ, మంజుల భాను, ఇల్ల నాగరాజు, బొడ్డు స్వామి, నాగరాజు, సంజీవ్, సురేష్ కాగితం, గూటం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా పరకాలలో సిలువ యాత్ర




**చట్టం /పరకాల :** క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం) దివ్య కారుణ్య యేసు క్యాథలిక్ సంఘం ఫాదర్ బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం బస్టాండ్ నుండి ప్రధాన రహదారుల వెంట క్రిస్టియన్ సోదరులు ప్రార్థనలతో సిలువ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు, మాజీ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ, సంపత్ కుమార్, డా. మడికొండ, శ్రీను, క్రైస్తవ సోదర సోదరీమణులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# 11కేవీ లైన్ వైర్ లను షిఫ్టింగ్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం /పరకాల :** ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో ఇండ్లపై నుండి వెళ్తున్న కరెంట్ 11కేవీ లైన్ వైర్ లను షిఫ్టింగ్ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యుత్ అధికారులతో కలిసి నూతన కరెంటు స్తంభాలను జనావాసాలకు దూరంగా నాటించారు. ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్డిఎఫ్ నిధులనుండి 1కోటి 41 లక్షల 98 వేలు నిధులు వెచ్చించామని అన్నారు.నీరుకుల్ల గ్రామంలో అర్షం కుమారస్వామి అన్నదాత ఫర్టిలైజర్ షాప్ వర్షానికి నేలమట్టం కాగా వారి షాప్ ను ఎమ్మెల్యే పరిశీలించి, ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. అనంతరం నీరుకుల్ల క్రాస్ రోడ్ వద్ద గల ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారికి 100 గజాల ఇంటి స్థలాన్ని పంపిణీ చేసి, ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దబోతున్నామని తెలిపారు.

# ఖబర్దార్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి.. పోచారంపై మాట్లాడే అర్హత నీకు లేదు



**చట్టం – నసురుల్లాబాద్ :** మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మహానేత పోచారం శ్రీనివాస్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు స్పందించిన నసురుల్లాబాద్ మండల మాజీ ఏఎంసీ చైర్మన్ పెరిక శ్రీనివాస్ ఘాటుగ ఖండించారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులతో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.. బాన్సువాడ పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రజల నాయకుడు ప్రజల కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఖబర్దార్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మహానేత పోచారంపై మాట్లాడే అర్హత నీకు లేదని ఘాటుగా హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే పోచారంపై ఆయన కుటుంబ సభ్యుల పై,అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, నీకు, మా నాయకుడు ఎమ్మెల్యే పోచారం పై మాట్లాడె అర్హత నీకు లేదని, మా పోచారం గురించి నీకు ఏం తెలుసు అని మాట్లాడుతున్నావ్ ఆయన నియోజకవర్గ ప్రజల కోసం గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి అంతేగాని అలాంటి మహా నాయకుడి పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ విఠల్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మజీద్, మాజీ సర్పంచ్ల పోరం మండల అధ్యక్షులు వెంకటరమణ, మాజీ ఉమ్మడి మండల ఎంపిటిసిలపోరం, అధ్యక్షులు కందిమల్లేష్, సాయిలు యాదవ్, చుంచు సాయిలు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# లయన్ డా, సురభి శ్రీధర్ కు మనవత్వ సేవా పురస్కారం 2025




**చట్టం రామగుండం :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని, పొట్టి శ్రీరాములు, తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో, వివిధ రంగాలలో సేవలందిస్తున్న సామాజిక సేవకులకు రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవార్డుల కార్యక్రమంలో, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ కు 2025గాను, మానవత్వ పురస్కారాన్ని, ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, కోడెల మంజుల, కోఆర్డినేటర్, లయన్ డాక్టర్, ఆకుల రమేష్, సలహాదారులు డాక్టర్, గూడూరు చేన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో. కోశాధికారి డాక్టర్ కుమారస్వామి. చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. అనంతరం డా,సురభి శ్రీధర్ మాట్లాడారు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ పురస్కారం అందుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పురస్కారం రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సంస్థకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుంటున్నామని తెలిపారు. డా,సురభి శ్రీధర్ కు పురస్కారం రావడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ రోజుకు చేరిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన




**చట్టం, బాసర :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీ లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ సేవలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన పది రోజులకు చేరుకుంది పదవ రోజు కార్యక్రమంగా మౌన దీక్ష నిర్వహించారు. ఈ మౌన దీక్షకు సంఘీభావంగా నిర్మల్ జిల్లా గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కార్గామ వినోద్, భాస్కర్, రజనీకాంత్ పాల్గొని తమ పూర్తి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగానే కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలను క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌కు న్యాయం ఉందని వారు తెలిపారు. అన్ని అర్హతలూ ఉన్న ఈ అధ్యాపకుల సేవలు గౌరవించబడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉపేందర్ కృష్ణ ప్రసాద్, శంకర్ వహీద్, డాక్టర్ విటల్ రవికుమార్, కార్తీక్, నాగమణి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు. నిరసనకారులు తమ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

# ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్‌లో ఉత్తమ స్థానంలో నిలిచిన పెంబి బ్లాక్



**చట్టం నిర్మల్ ప్రతినిధి :** ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్ లో 2 వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ఎబిపి) కింద పెంబి బ్లాక్ అక్టోబర్ నెల నుండి డిసెంబర్2024 త్రైమాసికానికి మొత్తం 500 బ్లాక్ లలో ర్యాంకింగ్స్‌లో జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్ లో 2వ ర్యాంక్‌ను సాధించిందన్నారు. దీంతో పెంబి బ్లాక్ అభివృద్ధి కోసం 1 కోటి రూపాయల అవార్డును కూడా సాధించిందన్నారు. ఇది ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం, సామాజిక అభివృద్ధి, ప్రాథమిక మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలతో సహా, 40 రంగాల పనితీరు సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లు సాధ్యమైనట్లు తెలిపారు. జూలై 2024లో నిర్వహించిన సంపూర్ణనాత్ అభియాన్, పనితీరును మెరుగుపరచడంలో కూడా ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, పెంబి మండలం అధికారులు, ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రతినిధి నవీన్ ల కృషి, ప్రజల సహకారంతో ఈ అద్భుతమైన విజయం దక్కిందని కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# కోతలు లేని ధాన్యం కొనుగోళ్లు చేయాలి : ఎమ్మెల్యే సత్యనారాయణ



**చట్టం శంకరపట్నం :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ పేరిట కోతలు విధించకుండా కొనుగోళ్లు చేపడతామని మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. శుక్రవారం శంకరపట్నం మండలంలోని తాడికల్, కరీంపేట, కేశవపట్నం, మెట్ పల్లి, ఆముదాలపల్లి, మొలంగూర్, కొత్తగట్టు లింగాపూర్, గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇక నుంచితాలు, తేమ, తరుగు పేరిట ఎలాంటి కోతలు ఉండవని ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే సూచించారు. దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి, పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. రైతాంగానికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గతంలో పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతులను ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల బాగు కోసం పాటుపడుతున్నదని ఆయన చెప్పారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ 500 బోనస్ ఇస్తున్నదన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే

**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గుడ్ ఫ్రైడే ను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. నిజామాబాద్ నగరంలోని సీఎస్ఐ చర్చ్ లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రెస్బిటర్ ఇన్చార్జి రెవరెండ్ సీహెచ్ జార్జ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కామారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ప్రముఖ ఫోక్ సింగర్ లాస్య పాల్గొన్నారు.

# ఫ్రీజర్ కోసం పిప్రి కాలనీకు వెలుతుండగా గుండెపోటు

- ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి
- ఎనిమిదిన్నర సంవత్సరాలుగా అంత్యక్రియల సేవలు
- ఆత్మీయ పిలుపుకు.. ఆప్యాయత పలుకరింపుకు మారుపేరు విఠలన్న




**చట్టం, బైంసా:** ముథోల్ నియోజక వర్గ పరిధిలో వైకుంఠ రథ్ డ్రైవర్ అంత్యక్రియల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పురస్తు విఠలన్న (70) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఎనిమిదిన్నర సంవత్సరాలకు పైగా కాలం నుంచి ఇక్కడి ప్రాంతంలో రాత్రనక, పగలనక మృతదేహాల అంత్యక్రియల ప్రక్రియలో వైకుంఠ రథం డ్రైవర్ గా అలుపెరుగని రీతిలో అవిశ్రాంతంగా సేవలందిస్తున్నాడు. శుక్రవారం సైతం ఒక మృతదేహన్ని భద్రపరచేందుకు గాను ఫ్రీజర్ సమకూర్చే నిమిత్తం ద్విచక్ర వాహనం పై బైంసా పట్టణంలోని పిప్రి కాలనీకు వెలుతుండగా గుండెపోటు బారిన పడ్డాడు. వాహనం నడుపుతుండగానే గుండెపోటు రావడంతో ఒక్కసారిగా అదుపుతప్పి కిందకు ఒరిగిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఇది గమనించిన అక్కడి ప్రాంతవాసులు విషమ పరిస్థితికి చేరుకున్న విఠలన్నను హుటహూటిన ఇక్కడి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లోనే మృతి చెందాడు.

**ఆత్మీయతతో పిలుపు.. ఆప్యాయతతో పలుకరింపు...**

విఠలన్నా అందరినీ ఆత్మీయతతో పిలుస్తూ.. ఆప్యాయతతో పలుకరించేవాడు. చిన్న, పెద్ద తేడా వయస్సుతో తేడా లేకుండా అందరితో కలుపుగోలుగా వ్యవహరించేవాడు. అందరిని కాక, మామ, బాపు, నాన్న, తమ్ముడు, అక్క, వదిన, అత్తమ్మ, చిన్నమ్మ అంటూ ప్రేమ పూరితంగా సంబోదిస్తూ పలుకరించేవాడు. ఇలా అందరితో ఆత్మీయతతో పలకరించే విఠలన్న మృతి పట్ల అందరూ నివాళులు అర్పిస్తున్నారు.

**అందరిచే మన్ననలు...**

వైకుంఠ రథ్ వాహన డ్రైవర్ గా ఇక్కడి ప్రాంతవాసులందరిచే విఠలన్న మన్ననలు పొందాడు. బైంసా డివిజన్ పరిధిలో తొలిసారిగా మనిష్ ఇండస్ట్రీస్ వారు అంత్యక్రియలకు సేవలు అందించేందుగాను 2017లో వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేశారు. అప్పటికే ఆర్టీసీ డ్రైవర్ గా పదవీ విరమణ పొందిన పురస్తు విఠలన్న సంబంధిత వైకుంఠ రథానికి డ్రైవర్ గా చేరాడు. అప్పటి నుంచి మృతి చెందిన నేటి వరకు అదే వాహనానికి డ్రైవర్గా సేవలు అందిస్తూ అంత్యక్రియలు ప్రక్రియలో భాధ్యతాయుత భాగస్వామ్యాన్ని అందించారు. ఎక్కడి నుంచైనా, ఏ సమయానికైనా ఫోన్ కాల్ వచ్చిన స్పందించి అంత్యక్రియల కోసం వైకుంఠ రథం ద్వార ఎక్కడి చెప్పిన సమయానికి చేరుకునే వాడు, సమయ పాలన పాటించడంలో, డ్రైవర్ గా విధులు నిర్వహించడంలో నిబద్ధతకు మారు పేరుగా నిలిచాడు. ఇలా విశిష్ట సేవలు అందించడం ద్వారా ముథోల్ నియోజక వర్గ ప్రజలందరికి సుపరిచుతడయ్యాడు.

**అన్ని ప్రాంతాల్లోనూ విఠలన్న మృతిపై విచారం...**

ఎనిమిదిన్న సంవత్సరాలకు పైగా కాలం నుంచి అంత్యక్రియల సేవల్లో పాలుపంచుకుంటున్న విఠలన్న మృతిపై నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ విచారం వ్యక్తం అవుతోంది. ఇక్కడి ప్రతి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో విఠలన్న వైకుంఠ రథం డ్రైవర్ గా సేవలు అందించాడు. తద్వారా అందరికి అర్థుడయ్యాడు. ఇలాంటి వ్యక్తి మృతి చెందడం పట్ల అంతటా అందరూ సంతాపం

**ఎనిమిదిన్నర సంవత్సరాలుగా అంత్యక్రియల సేవలు**

ఆత్మీయ పిలుపుకు.. ఆప్యాయత పలుకరింపుకు మారుపేరు విట్టల్ ముథోల్ నియోజక వర్గ పరిధిలో వైకుంఠ రథ్ డ్రైవర్ అంత్యక్రియల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పురస్తు విఠలన్న (70) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఎనిమిదిన్నర సంవత్సరాలకు పైగా కాలం నుంచి ఇక్కడి ప్రాంతంలో రాత్రనక, పగలనక మృతదేహల అంత్యక్రియల ప్రక్రియలో వైకుంఠ రథం డ్రైవర్ గా అలుపెరుగని రీతిలో అవిశ్రాంతంగా సేవలందిస్తున్నాడు. శుక్రవారం సైతం ఒక మృతదేహన్ని భద్రపరచేందుకు గాను ఫ్రీజర్ సమకూర్చే నిమిత్తం ద్విచక్ర వాహనం పై బైంసా పట్టణంలోని పిప్రి కాలనీకు వెలుతుండగా గుండెపోటు బారిన పడ్డాడు. వాహనం నడుపుతుండగానే గుండెపోటు రావడంతో ఒక్కసారిగా అదుపు తప్పి కిందకు ఒరిగిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఇది గమనించిన అక్కడి ప్రాంతవాసులు విషమ పరిస్థితికి చేరుకున్న విఠలన్నను హుటహూటిన ఇక్కడి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు.

**అన్ని ప్రాంతాల్లోనూ విఠలన్న మృతిపై విషాద ఛాయలు**

ఎనిమిదిన్న సంవత్సరాలకు పైగా కాలం నుంచి అంత్యక్రియల సేవల్లో పాలుపంచుకుంటున్న విఠలన్న మృతిపై నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ విచారం వ్యక్తం అవుతోంది. ఇక్కడి ప్రతి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో విఠలన్న వైకుంఠ రథం డ్రైవర్ గా సేవలు అందించాడు. తద్వారా అందరికి అర్థుడయ్యాడు. ఇలాంటి వ్యక్తి మృతి చెందడం పట్ల అంతటా అందరూ సంతాపం వ్యక్తం చేశారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం, బైంసా :** ముథోల్ నియోజకవర్గంలో పలు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో రబీ సీజన్ సందర్భంగా జొన్నల కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిందే ఆనందరావు పటేల్ ప్రారంభించారు. ప్రధానంగా మిర్జాపూర్ వ్యవసాయ సంఘానికి సంబంధించి మాటేగాం గ్రామంలో, కుబీర్ కు సంబంధించి కుబీర్ మండల కేంద్రంలో, కుంటాల మండలానికి సంబంధించిన కొనుగోలు కేంద్రాలు కల్లూరు, పెంచికల్ పాడ్, అంబకంటి, ఓలా, లింబ (కే) గ్రామాల్లో ఇట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు షిందే ఆనందరావు పటేల్ తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయదారులకు పరస్పర సహకారం అందిస్తూనే, అవసరమైన సందర్భంలో రైతు పండించిన ప్రతి పంట గింజని మద్దతు ధర చెల్లించి కొనడానికి సిద్ధంగా ఉందని అన్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోవద్దని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో రైతు రాజ్యాన్ని ఏర్పాటు చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు వరుసలో ఉందని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని నొక్కి చెప్పారు. రాష్ట్రంలో అనేక మంది రైతులు అప్పుల బాధతో ఉక్కిరిబిక్కిరి అయి ప్రాణాలు వదులుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం లక్షల్లో లోను మాఫీ చేసిందని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో పునరుద్ఘాటించిన విధంగా కనీస మద్దతు ధర ప్రతి పంటకు ఉంటుందని, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధర కూడా ఇవ్వకుండా అనేక కష్టాల పాలు చేసిందనీ విన్నవించారు. రైతులకు కావాల్సిన సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సలహాలు సూచనలు పర్యాలోకి తీసుకొని వ్యవసాయ రంగంలో రాష్ట్ర రైతంగం ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు మరియు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈడీ ఆఫీసు వద్ద కాంగ్రెస్ నేతల ధర్నా



**చట్టం, హైదరాబాద్:** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**బీజేపీ భయపడింది..**

ఈ నిరసనలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో జరిగిన కులగణన సర్వేను దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్లు వస్తాయనే కేంద్ర ప్రభుత్వం భయపడుతుందని ఆరోపించారు. బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిలబడి పోరాటిన కాంగ్రెస్ పార్టీ ఆఫ్ట్రాల్ బీజేపీకి భయపడి ఆగుతుందని ఆలోచిస్తే మీరు పొరబడినట్లేననిఅన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక ఎవరో వ్యక్తిగత ప్రయోజనాల కోసం పెట్టిన పత్రిక కాదని.. భారత స్వాతంత్ర్యోద్యమ భావాజాలాన్ని గ్రామగ్రామాలకు చేర్చేందుకు నెహ్రూ స్థాపించిన పత్రిక అని అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన, బ్యాలెట్ విధానంలో ఎన్నికలు, గుజరాత్‌పై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టడంతో బీజేపీ భయపడుతోందని విమర్శించారు.

# 100 కోట్లు పలికే భూములను రూ.30 లక్షలకే ఇచ్చారు

- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్




**చట్టం, హైదరాబాద్:** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటుపడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. ''సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100కోట్లు పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. బీఆర్ఎస్‌ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసింది'' అని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

# శ్రీ బేతాళ స్వామి ఆలయ కమిటి ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు



**చట్టం మోస్రా / వర్ని :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో శ్రీ బేతాళ స్వామి ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు మాజీ కౌన్సెలర్ కాసుల రోహిత్, కుస్తీ పోటీలకు భాగంగా మొదటి బహుమతి మద్నూర్ మండలం అంతాపుర్ గ్రామానికి చెందిన గంగారాం కి 11000/రూపాయల నగదు బహుమతిని పోచారం బహుకరించారు. ఈ కుస్తీ పోటీల్లో బాన్సువాడ మండల నాయకులు, ప్రజా ప్రతినిదులు, కుస్తీ పోటీదారులు తదితరులు పాల్గోన్నారు.

# పెద్దమ్మ ఆలయంలో చోరీ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** భిక్కనూరు సిద్దరామేశ్వర్ నగర్ లోని పెద్దమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని అమ్మవారి మెడలోని పుస్తెలు, వెండి కళ్లు అపహరించారు. ఆలయంలోని హుండీని రైల్వే ట్రాక్ వద్దకు తీసుకెళ్లి అందులోని నగదును ఎత్తుకెళ్లారు. మొత్తం సొత్తు విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని తెలుస్తోంది. చోరీ విషయమై ముదిరాజ్ సంఘ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పిడుగుపాటుతో 40 గొర్రెలు మృతి..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం పిడుగుపాటుతో 40 గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కడారి దేవయ్య రోజు మాదిరిగానే ఈరోజు కూడా గొర్రెలను మేతకు తీసుకు వెళ్ళగా ఉరుములతో కూడిన పిడుగులు గొర్రెల మందపై పడడంతో 40 కి పైగా గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. దీంతో సుమారు 5 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితుడు, గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం బాధితున్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీకి సన్మానం



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండల బిజెపి అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాట్లాడుతూ ఈరోజు నూతనంగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్సీలు భూమన్న, అంజిరెడ్డిలో జిల్లా అధ్యక్షుల చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపీ అరవింద్ పాల్గొని నూతనంగాన ఎన్నికైన సన్మానించారు. అనంతరం మూలం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు నమ్మకంతో గెలిపించిన నాయకులు నిజామాబాద్ జిల్లాకు రావడం చాలా సంతోషకరమని ఎన్నికైన ఎమ్మెల్సీలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు రాజన్న, మండల బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోకండి




**చట్టం, బైంసా :** నిర్మల్ జిల్లా ముదురు నియోజకవర్గంలోని శుక్రవారం ఆయా మండలాల్లో ముథోల్ స్థానిక శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ జొన్న కొనుగోలు కేంద్రంలను ప్రారంభించారు కుంటాల మండలంలోని కల్లూర్ పెంచికల్ పాడ్, కుంటాల, అంబకంటి , ఓల లింభాK గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాల్ని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఎమ్మెల్యే అనంతరం మాట్లాడుతూ.. మద్దతు ధర క్వింటాల్ కు రూ.3,371 కల్పించినట్లు తెలిపారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001.,
and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com